

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :191 | శుక్రవారం నవంబర్ 06, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

బుల్ జిగేల్..

రూ.8లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద



- భారీ లాభాలతో దూసుకెళ్లిన దేశీయ స్టాక్ మార్కెట్లు.
- సెన్సెక్స్ 2,009 పాయింట్లు వృద్ధి.
- 79,310 వద్ద ముగిసిన సెన్సెక్స్.
- నిఫ్టీ 576 పాయింట్లు పెరిగి 24,536కు చేరిక.

కూలిన మూడంతస్తుల భవనం.. శిథిలాల కింద చిక్కుకున్న పలువురు



- దేశ రాజధాని దిల్లీలో మూడంతస్తుల భవనం కూలిపోయింది.
- ఓల్డ్ దిల్లీలోని చావ్డీ బజార్ మెట్రో స్టేషన్ సమీపంలో గురువారం ఉదయం ఈ ఘటన జరిగింది.

ఆ సమాధానాలు తట్టుకోలేక పారిపోతారు

రాహుల్‌పై అమిత్‌షా ధ్వజం



- రాహుల్ గాంధీ డిమాండ్‌పై అమిత్‌షా విమర్శలు.
- బహిరంగ చర్చ కాదు.. పార్లమెంట్‌లో చర్చిద్దాం.
- ప్రభుత్వ సమాధానాలను రాహుల్ తట్టుకోలేరు.

పార్లమెంట్ కార్యకలాపాలకు కాంగ్రెస్ అడ్డంకులు.

బ్యారేజీలు.. భద్రం

నిపుణుల సూచనల మేరకే పునరుద్ధరణ పనులు

డిసెంబర్‌లో పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయండి
దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా దిగువ గోదావరి జలాల సద్వినియోగం
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కేంద్ర ప్రభుత్వ సంస్థలు, డ్యామ్ సేఫ్టీ నిపుణుల సూచనల ప్రకారమే కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న మూడు బ్యారేజీలను సురక్షితంగా తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలపై మంత్రులు, నీటిపారుదల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద నీళ్లున్నా వాటిని లిఫ్ట్ చేయడం లేదనే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని మంత్రులకు సూచించారు. అక్కడ కనిపించే నీటిని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సాంకేతికంగా లిఫ్ట్ చేయడం సాధ్యం కాదని నీటిపారుదల శాఖ ఇంజనీర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మేడిగడ్డ నుంచి లిఫ్ట్ చేసిన నీళ్లు ఎల్లంపల్లికి చేరాలంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను మూసివేయాల్సి ఉంటుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నిర్మాణ లోపాలున్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తెరిచే ఉంచాలని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు. దిగువ గోదావరి నీరు వృథాగా పోకుండా దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా గతంలో ఎన్నడూ లేని విధంగా నీటిని లిఫ్ట్ చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. దీంతో ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు సాగునీరు, తాగునీటిని అందించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ద్వారా ఏడాదికి సగటున 9.57 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేస్తే..ఈ మూడేండ్లలో సగటున 18.13 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసినట్లు చెప్పారు.

జంతర్ మంతర్ హింస..

ఎలాంటి ఫిర్యాదులూ అందలేదు!:

విచారణ కమిటీ



- జంతర్‌మంతర్ హింసపై ఫిర్యాదులు కరువు.
- సుప్రీంకోర్టుకు తెలిపిన హైపవర్డ్ కమిటీ.
- 149 వార్తాపత్రికల్లో ఫిర్యాదుల కోసం నోటీసులు.

బేతుపల్లి చెరువులో

గల్లంతైన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సురక్షితం



- బేతుపల్లి చెరువులో గల్లంతైన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సురక్షితం.
- మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్న సిబ్బంది.
- బోల్తాపడిన సేఫ్టీ బోట్లతో నీటిలో కొట్టుకుపోయిన 10 మంది.
- వారితో పాటు ప్రమాదంలో చిక్కుకున్న ఓ స్థానికుడు.
- ఐదుగురు సిబ్బంది రాత్రి 3 గంటలకే సురక్షితంగా బయటకు.
- కనిపించకుండా పోయిన ముగ్గురి ఆచూకీపై కొనసాగిన ఆందోళన.
- ముగ్గురూ క్షేమంగా ఉన్నట్లు గురువారం ఉదయం అధికారుల వెల్లడి.
- అందరినీ ఒడ్డుకు చేర్చేందుకు చర్యలు.

సత్తుపల్లి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువులో గల్లంతైన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్) సిబ్బంది మొత్తం సురక్షితంగా బయటపడ్డారు. బుధవారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిన ముగ్గురు సిబ్బంది కూడా సురక్షితంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. వారిని ఒడ్డుకు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు.

ఆర్ఆర్ ట్యాక్స్‌పై మోదీ, అమిత్‌షా చర్యలేవీ?: కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆరోపించడం తప్ప ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. భాజపా, కాంగ్రెస్‌ల మధ్య ఉన్న అంతర్గత అవగాహనే దీనికి కారణమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో కేటీఆర్ పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను అడిగినా ఆర్ఆర్ ట్యాక్స్ వాస్తవమేనని చెబుతారన్నారు. చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నది వాస్తవమని ఆరోపించారు.



38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు రూ.88.50 కోట్లు మంజూరు.

- కుల సంఘాల ప్రతినిధులకు జీవో పత్రాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- కార్తీక మాసంలోనే భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవాలి - ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యం



ఇప్పుడు జరుగుతున్నవి ఎన్నికలేనా?



సాధారణ పౌరురాలిగా వెళ్లి... ఓటు వేసిన మంత్రి అనిత



నక్కపల్లి: 'పరిషత్' ఎన్నికల్లో ఏపీ హోం మంత్రి అనిత ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలోని ఓ పోలింగ్ కేంద్రంలో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేశారు. మంత్రి సాధారణ పౌరురాలిగా అందరితో కలిసి క్యూలైన్‌లో వెళ్లారు. తనవంతు వచ్చేవరకు వేచిచూసి ఓటు వేశారు. అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 06, 2026

సంపాదకీయం

ప్రజాస్వామ్య స్వేచ్ఛల పునరుద్ధరణే ముఖ్యం

ఢిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో ఆదివారం నాడు ప్రతిపక్ష ఇండియా కూటమి నిర్వహించిన 'ఓట్ బచావో, దేశ్ బచావో' ర్యాలీ విజయవంతమైంది. ఎన్ని లక్షల మంది ప్రజలు ఆ ర్యాలీకి హాజరయ్యారన్నది ఒక మొరటు చర్చ మాత్రమే. ఎందుకంటే ఆ ర్యాలీ, నిర్వాహకుల, పరిశీలకుల అంచనాలకు మించిన సత్ఫలితాలను సాధించింది. అదే సమయంలో నెల రోజులుగా ఓట్ చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉధృత ఉద్యమంతో సంబంధమున్న ప్రతి ఒక్కరిపైన ఆ ర్యాలీ విజయం మరింత బృహత్తర బాధ్యతను మోపింది.

ర్యాలీ జరగక ముందే భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కు వ్యతిరేకంగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలే కాకుండా సమస్త ప్రతిపక్షాలూ సంఘటితమయ్యాయి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరిట ఈసీఐ పెద్ద ఎత్తున ఓట్లను తొలగిస్తున్నదనే విషయాన్ని ప్రతిపక్షాలన్నీ పూర్తిగా ఏకీభవిస్తున్నాయి. ర్యాలీకి దూరంగా ఉన్న ఆప్, డీఎంకే సైతం ఈసీఐ పాల్పడుతున్న ఓట్ చోరీని వ్యతిరేకిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని తరచూ సమర్థిస్తున్న బిజూ జనతాదళ్, భారత రాష్ట్ర సమితి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదలైనవి కూడా సర్‌ను వ్యతిరేకించాయి. ఇలా ఎన్నికల నిర్వహణ సంస్థపై సమస్త పార్లమెంటరీ ప్రతిపక్షాలూ అవిశ్వాసాన్ని వ్యక్తం చేయడం ఏ ప్రజాస్వామ్య సమాజంలోనూ మున్నెన్నడూ సంభవించలేదు.

'ఓట్ బచావో దేశ్ బచావో' ర్యాలీ, ఆ ర్యాలీ ముందు రోజు సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా అభిశంసన కార్యక్రమం... ప్రతిపక్షం నిర్వచనాన్ని విస్తరించాయి. సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న పౌర సమాజ సంస్థల, ఉద్యమాల ప్రతినిధులు చాలామంది శనివారంనాటి 'మాక్ పార్లమెంట్'లోను, ఆదివారం రామ్‌లీలా ర్యాలీలోను పాల్గొన్నారు. వీరిలో రైతు సంఘాల ప్రతినిధులతో పాటు అక్టోబర్ నిరసనల్లో పాల్గొన్న సమస్త యువజన సంఘాల ప్రతినిధులు కూడా ఉన్నారు. ఇండియా కూటమి ర్యాలీకి మద్దతునివ్వాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పిలుపునివ్వడం ఒక అసాధారణ విషయమే. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీ, రైతు నాయకుడు రాకేశ్ తికాయిత్ తదితరులు కూడా రామ్‌లీలా ర్యాలీకి పూర్తి మద్దతునిచ్చారు.

సరే, సమస్య పరిష్కారమయ్యేంత వరకు నిరసనలు వెల్లువెత్తడం ఖాయం. భవిష్యత్తులో జరిగే నిరసనలన్నీ ఒకే ఛత్రఛాయన జరుగుతాయని ఆశించలేము. అయితే అక్టోబర్‌లో విభిన్న రీతుల్లో నిరసనలు తెలిపిన వారందరూ ఆదివారం నాటి ర్యాలీలో సమైక్యంగా వ్యవహరించారు. ప్రజలు ఏ విషయాన్నీ అంత తేలిగ్గా నమ్మరు కదా. ఓట్ చోరీ విషయమూ అంతే. వారికి నమ్మశక్యంగా లేని ఓట్ చోరీ అంశాన్ని తొట్టతొలుత ప్రజల ముందుకు తెచ్చిన రాహుల్‌గాంధీ ఆదివారం నాటి ర్యాలీతో విస్తృత ప్రతిపక్ష కూటమికి నైతిక నాయకుడుగా ఆవిర్భవించారు.

ఓట్ చోరీ కథనానికి ప్రజామోదం లభించడంలో ఓట్ బచావో దేశ్ బచావో ర్యాలీ ఒక నిర్ణయాత్మక ప్రాముఖ్యం గల సంఘటన. సర్ విషయమై సీఈసీతో ఎన్నికల కమిషనర్ల విభేదాల గురించి ఒక జాతీయ దినపత్రికలో వెలువడిన పరిశోధనాత్మక కథనాలు ఓటర్ జాబితాల సవరణలో అవకతవకలు, భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి రాజ్యాంగ విరుద్ధ నిర్ణయాలు, చర్యలు ప్రజల దృష్టికి వచ్చాయి. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన ఫారమ్ 6, ఓటర్ జాబితాల నుంచి ఒకరి పేరును తొలగించాలని కోరడానికి ఉపయోగించే ఫారమ్ 7, ఓటర్ ఐడీలో వివిధ రకాల మార్పులు, చేర్పులు చేసేందుకు ఉపయోగపడే ఫారమ్ 8ని దుర్వినియోగపరిచిన తీరుతెన్నులు, జాబితాల నుంచి అసాధారణ రీతిలో పేర్లను తొలగించడం మొదలైనవన్నీ ప్రజలకు తెలిసివచ్చాయి. ఎన్నికల సంఘం ఆత్మరక్షణలో పడడం అనివార్యమయింది. సర్వోన్నత న్యాయస్థానం సైతం పలు ప్రశ్నలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇవన్నీ సామాన్య ప్రజలు అర్థం చేసుకోలేనంత సాంకేతికమైనవి. అయినప్పటికీ అక్టోబర్‌లో వెల్లువెత్తిన నిరసనలు, అంతిమంగా రామ్‌లీలా ర్యాలీ ప్రభావంతో ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చింది. ఎక్కడో ఏదో తేడా ఉందన్న సత్యాన్ని వారు పసిగట్టారు. సీఈసీకి వ్యతిరేకంగా ప్రజా అభిశంసన ఈ కథనాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లింది.

గమనించాల్సిన విషయమేమిటంటే ఓట్ చోరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించడం కోసమో లేక సర్ ప్రక్రియ పూర్తి ఉపసంహరణ కోసమో కాదు. గత పన్నెండేళ్లుగా కోల్పోయిన ప్రజాస్వామ్య ప్రదేశాన్ని తిరిగి దక్కించుకోవడం (రీ క్లెయిమింగ్ డెమొక్రటిక్ స్పేస్-- ప్రభుత్వ నిర్ణయాలతో కోల్పోయిన విలువలు, హక్కులు, స్వేచ్ఛలను ప్రజలు పోరాటాల ద్వారా తిరిగి సాధించుకోవడం) గురించి కూడా. సర్ వ్యతిరేక, సీఈసీ వ్యతిరేక ఉద్యమం ఇప్పుడు ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమంగా ప్రభవించేందుకు సంసిద్ధంగా ఉంది.

ఈ కీలక తరుణంలో రెజిమ్ ఛేంజ్ (అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని లేదా పాలనా వ్యవస్థను పూర్తిగా మార్చడం)కు పిలుపునివ్వడం అభిలషణీయం కాదు. అది అనవసర గందరగోళాన్ని సృష్టిస్తుంది. అటువంటి ఆలోచన చేయకపోవడమే ఉత్తమం. సాధారణ ప్రజాస్వామిక మార్గమైన ఎన్నికల ద్వారా రెజిమ్ ఛేంజ్ సాధించాలని డిమాండ్ చేయడంలో తప్పులేదు; అటువంటి మార్పుకు ప్రయత్నించడం రాజ్యాంగ విరుద్ధం కానే కాదు. ఎన్నికల ద్వారా ప్రజాస్వామిక పరివర్తన అనే సాధారణ మార్గాన్ని ప్రజలు ఉపయోగించుకునేందుకు సదా అనుకూల పరిస్థితులను ఉంచే బాధ్యత ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు తదితర స్వతంత్ర రాజ్యాంగ సంస్థల పైన ఉంది. అది వాటి అనివార్య కర్తవ్యం. అయినా ప్రస్తుత దశలో అటువంటి ప్రజాస్వామిక సానుకూలత అనేది ప్రతిపక్షాల డిమాండ్‌గా మాత్రమే ఉంది. అది తప్పనిసరిగా సమస్త ప్రజల డిమాండ్‌గా ఉండనవసరం లేదు. ఈ వాస్తవాన్ని మనం గుర్తించాలి. ఒక ప్రజా ఉద్యమం విజయవంతమయ్యేందుకు ఉండవలసిన సానుకూలతలు ఏమిటి? ఆ ఉద్యమం సహజంగా ఆందోళనలు చేస్తున్నవారి భావోద్వేగాలకు అనుగుణంగా జరగాలి. మరీ ముఖ్యంగా అత్యధిక మద్దతు సమకూరే ఒక ఉమ్మడి లక్ష్యానికి ఉద్యమకారులు అందరూ నిబద్ధమై ఉండితీరాలి. ఇటువంటి సానుకూలతలతో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనే ఉద్యమం తప్పక విజయవంతమవుతుంది.

ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరగాలని ప్రజలు ప్రగాఢంగా కోరుకుంటున్నారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలకు పిలుపు అనేది విస్తృతమైనది. అది సీఈసీ రాజీనామాకు, ఎన్నికల కమిషనర్ల నియామక చట్టం--2023 రద్దుకు, సర్ ప్రక్రియ ఉపసంహరణకు చేస్తున్న డిమాండ్లకు మాత్రమే పరిమితమైనది కాకుండా ఒక సువిశాల, సునిశ్చిత లక్ష్య సాధనకు సంకల్పించినది. అంతేకాదు, ఇది భావ వ్యక్తీకరణ, భిన్నాభిప్రాయ ప్రకటన, నిరసన తెలుపడం మొదలైన ప్రజాస్వామిక స్వేచ్ఛల పునరుద్ధరణను కూడా అనివార్యం చేస్తుంది. రాజ్యవ్యవస్థ యథేచ్ఛగా అణచివేత విధానాలు, జడిపించే ఎత్తుగడలను అనుసరిస్తున్న ప్రస్తుత సందర్భంలో ఆ ప్రజాస్వామిక స్వేచ్ఛల పునరుద్ధరణ ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీలు తదితర స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న సంస్థలతో పాటు మీడియా సైతం తటస్థంగా తమ విధ్యుక్త ధర్మాలను నిర్వహించాలనే డిమాండ్ కూడా ప్రజాస్వామ్య ఉద్యమంలో ఒక ముఖ్య భాగంగా ఉండాలి. ఇవన్నీ జరిగి తీరాలి. స్పష్టంగా చెప్పాలంటే శాంతియుత, ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన మార్గాలు అన్నిటినీ వాటి నిజమైన స్ఫూర్తితో, సంపూర్ణంగా ఉపయోగించుకోవాలి. ఇటువంటి ప్రజాస్వామ్య పరిణతి సత్ఫలితాలనివ్వనప్పుడే రెజిమ్ ఛేంజ్‌కు పిలుపునివ్వాలి.

ఈ దృష్ట్యా ఉత్తరప్రదేశ్ శాసనసభకు వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలకు చాలా ప్రాధాన్యమున్నది. యూపీ అసెంబ్లీ ఎన్నికలు మన ప్రజాస్వామ్యానికి ఒక అగ్నిపరీక్ష లాంటివి. ప్రస్తుత పాలకుల ఆధ్వర్యంలో ఎన్నికలు కనీస స్థాయిలోనైనా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా జరుగుతాయా అన్న విషయాన్ని యూపీ ఎన్నికలు నిర్ధారిస్తాయి. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రజాదరణకు మాత్రమే కాక, ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతకే అవి ఒక పరీక్ష కానున్నాయి. ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమానికి ఈ అంశమే ప్రధాన కేంద్రబిందువు కావాలి.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకై జరుగుతున్న ఉద్యమం రెండోదశలోకి ప్రవేశించింది. ఇది ఇప్పుడు కొండమీద నుంచి అత్యంత వేగంగా దుముకుతున్న నదిలా కన్పించకపోవచ్చు. మైదాన ప్రాంతంలోకి ప్రవేశించిన నదీ ప్రవాహం విశాలంగా, నెమ్మదిగా సాగుతుంది. ఈ నదీ ప్రవాహంలానే ప్రస్తుత ఉద్యమ తీరు కూడా. స్వచ్ఛందంగా, ఏకకాలంలో జరిగిన నిరసనల ద్వారా వెలువడిన ఉత్సాహం, దేశవ్యాప్తంగా విస్తరించిన ఒక సమన్వయ ఉద్యమానికి దారితీస్తున్న తరుణంలో 'ఓట్ చోరీ' సందేశం ప్రజల ఆలోచనల్లోకి మరింత లోతుగా చొచ్చుకుపోయే అవకాశమున్నది. పాలకుల మొండివైఖరి, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను అడ్డుకోవడం అనేవి భారత ప్రజాస్వామ్యానికి అంతిమంగా ఒక వరమే కావచ్చు.

ఎడిటర్ చైతన్య

కూలిన మూడంతస్తుల భవనం..
శిథిలాల కింద చిక్కుకున్న పలువురు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో మూడంతస్తుల భవనం కూలిపోయింది. ఓల్డ్ దిల్లీలోని చాందీ బజార్ మెట్రో స్టేషన్ సమీపంలో గురువారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ భవనం లోపల నిర్మాణ పనులు జరుగుతున్నాయని స్థానికులు వెల్లడించారు. ఈ క్రమంలోనే అది కూలినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలం ఇరుకైన వీధిలో ఉండటంతో సహాయ చర్యలకు ఇబ్బందిగా మారింది. ఇదిలా ఉంటే.. రెండు రోజుల క్రితం భారీ వర్షాల కారణంగా చాందినీ చౌక్‌లోని దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌హాల్‌లో కొంతభాగం కూలిపోయింది. ఇటీవల దిల్లీలోని మిలన్ గార్డెన్ ప్రాంతంలో ఒక పాత ఇంటిపై మరో అంతస్తు నిర్మాణం చేపడుతుండగా భవనం కూలిపోయిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలోనూ ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజధానిలో ఈ వరుస ఘటనలు స్థానికులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి.

బేతుపల్లి చెరువులో

మొదటిపేజీ తరువాయి

రక్షించబోయి.. తామే గల్లంతై..

ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలకు పొంగి పొర్లుతున్న బేతుపల్లి చెరువులో చిక్కుకున్న మత్స్యకారులను కాపాడేందుకు వెళ్లిన రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్)లోని పది మంది సిబ్బంది, ఓ స్థానికుడు ప్రమాదంలో పడ్డారు. వీరు ప్రయాణిస్తున్న సేఫ్టీబోట్లు బోల్తా పడడంతో అందరూ నీటిలో కొట్టుకుపోయారు. కొంతసేపటి తర్వాత వీరిలో కొందరు సురక్షితంగా ఉన్నట్లు సమాచారం వచ్చిందని అధికారులు తెలిపారు. రాత్రి 3.00 గంటల వరకు ఐదుగురు సిబ్బంది సురక్షితంగా బయటకు రాగా, ముగ్గురి సమాచారం తెలియగా, మరో ముగ్గురి పరిస్థితిపై ఆందోళన వ్యక్తమైంది. ఆ ముగ్గురు కూడా సురక్షితంగా ఉన్నట్లు అధికారులు గురువారం ఉదయం వెల్లడించారు.

38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలకు రూ.88.50 కోట్లు మంజూరు.

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో 38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఆయా కుల సంఘాలకు కేటాయించిన భవన నిర్మాణాలకు సంబంధించి రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం మినిస్టర్ క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీ సురేష్ షెట్కర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి, మాజీ ఓబీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంఘాల ముఖ్య నేతలు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవన నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గతంలో స్థలాలు కేటాయించినప్పటికీ కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని, హెచ్ఎండీఏ సహకారంతో ఆ సమస్యలను పరిష్కరించామని చెప్పారు.

కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను నిర్మాణాలకు అనువుగా తీర్చిదిద్దేందుకు 'రెడీ టు కన్స్ట్రక్షన్' విధానంలో లేఅవుట్లను అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున కుల సంఘాలు ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. కార్తీక మాసంలోనే ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపనలు చేసుకోవాలని కోరారు.

కేవలం స్థలాలు, నిధులు కేటాయించి చేతులు దులుపుకునే ప్రభుత్వం తమది కాదని, భవనాలను నిర్మించి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఏడాది కాలంలోగా లేదా నిర్మాణ పరిస్థితులను బట్టి నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఇంజనీరింగ్ శాఖ, హెచ్ఎండీఏ సమన్వయంతో కల్పిస్తామని, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేసి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించి ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకుంటామని చెప్పారు.

బీసీల భూములపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

బీసీ కుల సంఘాలకు కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. బీసీలకు కేటాయించిన భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కాకుండా ఏ ప్రభుత్వం కూడా తిరిగి తీసుకునే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

కేటాయించిన నిధులతో నిర్దీత కాలపరిమితిలో భవన నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత కుల సంఘాలపై కూడా ఉందని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంబంధిత సంఘాల ప్రతినిధులను బాధ్యులుగా చేస్తూ పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణం, నిర్వహణ కోసం ప్రభుత్వం జీవో నంబర్ 14 ద్వారా కొత్త కార్యవర్గాల ఎంపికకు మార్గదర్శకాలు తీసుకొచ్చిందని తెలిపారు. నిర్మాణాలు ప్రభుత్వ నిర్దేశిత నిబంధనల ప్రకారం జరగాలని, భవనాలను బీసీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, వసతి సౌకర్యాలు, గ్రంథాలయాలు, సామాజిక కార్యక్రమాలు, కుల సంఘాల అభ్యున్నతికి ఉపయోగించుకోవాలని సూచించారు. ఆర్థికంగా స్థోమత ఉన్న కుల సంఘాలు ప్రభుత్వం కేటాయించిన నిధులకు అదనంగా తమ వంతు సహకారం అందించాలని కోరారు. కుల సంఘాల ప్రతినిధులు అంతర్గత విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా ఉండి భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో, పెరిక , పద్మశాలి,

గౌడ, కాపు తదితర కుల సంఘాల వసతి గృహాల ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని, అదే స్ఫూర్తితో ఇప్పుడు నిర్మించబోయే ఆత్మగౌరవ భవనాలు భవిష్యత్ తరాలకు విద్యా, సామాజిక అభివృద్ధి కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు.

బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంలో అంతర్భాగమని, బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గం, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.వి.హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, బీసీ కుల సంఘాలన్నీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించుకోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడం బీసీ వర్గాల అభ్యున్నతిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా కులాల వారీగా తమ ప్రత్యేకతలను కాపాడుకుంటూనే అన్ని వర్గాలు ఐక్య భావనతో ముందుకు సాగాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు. గతంలో ముదిరాజ్, మున్నూరు కాపు కులాలకు ఆత్మగౌరవ భవనాలు కేటాయించినట్లుగానే ఇప్పుడు ఇతర బీసీ కుల సంఘాలకు కూడా అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అందించే ఆర్థిక

ఆ సమాధానాలు తట్టుకోలేక పారిపోతారు

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తోన్న డిమాండ్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తప్పుపట్టారు. రాజకీయ చర్చను వీధుల్లో కాకుండా పార్లమెంట్‌లో పెట్టాలని మంత్రి సవాల్ విసిరారు. ప్రభుత్వం నుంచి వచ్చే సమాధానాలను రాహుల్ తట్టుకోలేరని ఎద్దేవా చేశారు."బాధ్యతాయుతమైన చర్చ జరగాలని మీరు అనుకుంటే.. మీ ఆందోళనల్లో సత్యం, తర్కం ఉంటే.. రండి పార్లమెంట్‌లో చర్చించుకుందాం. ఎదురెదురుగా కూర్చొని మాట్లాడుకుందాం. కానీ, మా సమాధానాలను మీరు తట్టుకోలేరు. ఎప్పటిలాగే పారిపోతారు. పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుంది. బాయ్‌కాట్‌లను రాజకీయ వ్యూహంగా మార్చుకుంది. పార్లమెంట్‌లో కీలకమైన చర్చలను తప్పించుకుంటూ.. గందరగోళం సృష్టించేందుకు వీధుల్లో జనాలను సమీకరించుకుంటున్నారు" అని హరియాణాలో జరిగిన అమిత్ షా మండిపడ్డారు.

న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది

హరియాణాలోని కర్నాల్ ప్రాంతంలో అమిత్‌షా, ఇతర కీలక నేతలంతా 'లోక్‌తంత్ర బచావో, అరాజకతా హఠావో' పేరిట పాదయాత్రలో పాల్గొన్నారు. సర్‌పై చర్చించేందుకు పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. "2014లో సర్ ఉందా..? అయినా సరే మీ పార్టీ తుడుచుకు పెట్టుకుపోయింది. 2019, 2024లోనూ మీకదే పరిస్థితి. అప్పుడు కూడా సర్ లేదు. వీధుల్లో జనాలను సమీకరించే ప్రయత్నాలను రాహుల్ కొనసాగిస్తే.. భాజపా నుంచి తగిన సమాధానం వస్తుంది" అని పేర్కొన్నారు.దేశాన్ని అస్థిరపరిచేందుకు విపక్షాలు విదేశీ శక్తుల సాయం తీసుకుంటున్నాయంటూ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు రావాలని రాహుల్ డిమాండ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. మోదీయే విదేశీ శక్తుల అండతో ప్రధాని పీఠాన్ని కాపాడుకుంటున్నారని విమర్శించారు. లోక్‌సభలో చర్చ అంటారుకానీ తాను మాట్లాడకుండా మైక్ కట్ చేస్తారని ఆరోపించారు.

జంతర్ మంతర్ హింస..

మొదటిపేజీ తరువాయి

కాక్రోచ్ జనతా పార్టీ జులైలో జంతర్ మంతర్‌లో నిర్వహించిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై సుప్రీంకోర్టు 'హైపవర్డ్ విచారణ కమిటీ' (న్యూజు)ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, హింస వల్ల ప్రభావితమైన వ్యక్తుల నుంచి ఇప్పటివరకు దాదాపు ఎలాంటి ఫిర్యాదులూ అందలేదని ఆ కమిటీ గురువారం సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేసింది. తగిన ఆధారాలు లేకపోవడం వల్ల ఆ ఘటనలపై కమిటీ ప్రస్తుతానికి ఎలాంటి నిర్ధారణకు రాలేకపోతోందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ ధర్మాసనం పేర్కొంది."దిల్లీలో జులై 20న సీజేపీ నేతృత్వంలో 'చలో పార్లమెంట్' మార్చ్ సందర్భంగా చోటుచేసుకున్న హింసపై ఫిర్యాదులను ఆహ్వానిస్తూ 149 వార్తాపత్రికల్లో నోటీసులు జారీ చేశాం. అయితే, ఆన్‌లైన్‌లో గానీ, నేరుగా గానీ దాదాపు ఎటువంటి ఫిర్యాదులూ అందలేదు. అక్టోబర్ 21న సైతం మరోసారి ఫిర్యాదులను ఆహ్వానించాం" అని సుప్రీంకోర్టుకు విచారణ కమిటీ తెలియజేసింది. ఈ క్రమంలోనే జంతర్‌మంతర్ హింసకు సంబంధించిన పిటిషన్లు, వీడియోలు, ఫిర్యాదులను హైపవర్డ్ కమిటీకి బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదేవిధంగా నిర్దీత వ్యవధిలో మధ్యంతర నివేదికలను సమర్పించాలని కమిటీకి సూచించింది.నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా చేపట్టిన నాటి జంతర్‌మంతర్ ప్రదర్శనల్లో నిరసనకారులకు వ్యతిరేకంగా పోలీసు సిబ్బంది పెల్లెట్ గన్‌లు ప్రయోగించడం, ముందస్తు హెచ్చరికలు లేకుండా బాష్పవాయువు ప్రయోగించడం వంటి దౌర్జన్యకర, హింసాత్మక చర్యలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 18న సర్వోన్నత న్యాయస్థానం జారీచేసిన ఆదేశాల మేరకు.. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సుభాష్‌రెడ్డి సారథ్యంలో హైపవర్డ్ విచారణ కమిటీ ఏర్పాటైంది. బాధితులు సాధారణ పౌరులైనా, పోలీసు సిబ్బంది అయినా ఫిర్యాదు చేయడానికి అవకాశం కల్పించింది.

బుల్ జిగేల్..

రూ.8లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద

మొదటిపేజీ తరువాయి

దేశీయ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో కళకళలాడాయి. అమెరికా ఎన్నికల ఫలితాలు, అంతర్జాతీయ పరిణామాలు, చమురు ధరల పతనం తదితర సానుకూల అంశాలతో నేటి ట్రేడింగ్‌లో సూచీలు దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఏకంగా 2000 పాయింట్లకు పైగా ఎగబాకగా.. నిఫ్టీ (టీఐటీఎ) 24,500 మార్క్ దాటింది. దీంతో మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.8లక్షల కోట్ల మేర పెరిగింది.

ఆరంభం నుంచే జోరు..

ట్రేడింగ్ ప్రారంభం నుంచే సూచీలు ఉత్సాహంగా కదలాడాయి. క్రితం సెషన్ ముగింపు (77,301.40)తో పోలిస్తే దాదాపు 1600 పాయింట్ల లాభంతో 78,910 వద్ద ట్రేడింగ్‌ను మొదలుపెట్టిన సెన్సెక్స్.. ఒక దశలో 79,470 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. మార్కెట్ ముగిసే సమయానికి 2008.61 పాయింట్ల లాభంతో 79,310 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ 576 పాయింట్లు పెరిగి 24,536.60 వద్ద ముగిసింది.

ఇంధన, మీడియా మినహా దాదాపు అన్ని రంగాల సూచీలు రాణించాయి. ఆటోమొబైల్ సూచీ 4శాతం, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ 3 శాతం, ఐటీ సూచీ 2 శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మారుతి సుజుకీ, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ షేర్లు లాభపడ్డాయి. అపోలో హాస్పిటల్స్, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ, రెడ్డీస్ ల్యాబ్స్, కోల్ ఇండియా షేర్లు స్వల్పంగా నష్టపో

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 06, 2026

21 సర్కిళ్లలో విస్తృతంగా ప్రజాబాట -- బస్తీబాట కార్యక్రమం

హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల గుర్తింపు.. తక్షణ పరిష్కారానికి చర్యలు

విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి -- ు+ూాణజూ

హైదరాబాద్, నవంబర్ 5:

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలనే లక్ష్యంతో ు+ూాణజూ పరిధిలోని 21 సర్కిళ్లలో గురువారం ప్రజాబాట -- బస్తీబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్కిల్, డివిజన్, సబ్‌డివిజన్ స్థాయి అధికారులు, ఏఈలు, ఏడీఈలు, ఇతర సిబ్బంది నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి విద్యుత్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (ణు=), సబ్‌స్టేషన్లు, విద్యుత్ పంపిణీ వ్యవస్థలను పరిశీలించారు. స్థానిక ప్రజలు, రైతులతో మాట్లాడి వారి సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇబ్బందులను తెలుసుకున్నారు.

విద్యుత్ నిర్వహణ పనులకు ప్రాధాన్యత

కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాల్లో డీటీఆర్ యార్డుల శుభ్రత, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, వదులుగా ఉన్న విద్యుత్ తీగల సరిచేత, లైన్లకు స్పేసర్ల ఏర్పాటు, దెబ్బతిన్న కేబుళ్లు, హెచ్‌ఆర్‌సీ ఫ్యూజులు, ఏబీ స్విచ్‌ల మరమ్మతులు చేపట్టారు. కాలిపోయిన కేబుళ్లు, లగ్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాల మరమ్మతులు,



ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు పనులు కూడా చేపట్టారు.

మహబూబ్‌నగర్ జిల్లా రాంపూర్ గ్రామంలో అధికారులు, స్థానిక సర్పంచ్, రైతులతో కలిసి పర్యటించి విద్యుత్ మౌలిక సదుపాయాలను పరిశీలించారు. రైతుల సమస్యలను తెలుసుకుని వదులుగా ఉన్న విద్యుత్ లైన్లు, డీటీఆర్‌లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

సిద్ధిపేట, నల్గొండ, రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ తదితర సర్కిళ్ల పరిధిలోని పట్టణాలు, గ్రామాలు, కాలనీలు, పారిశ్రామిక ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రాంతాల్లో డీటీఆర్‌ల నిర్వహణ, యార్డుల శుభ్రత, విద్యుత్ లైన్లకు స్పేసర్ల ఏర్పాటు, చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు చేపట్టారు.

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత -- పాఠశాల ప్రాంగణం నుంచి డీటీఆర్ తరలింపు

నాచారం పాత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో సుమారు 20 ఏళ్లుగా ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన ప్రదేశానికి తరలించారు. ఈ పనులను సీఈ, హబ్సిగూడ ఎస్ఈ తదితర అధికారులు పరిశీలించారు. ట్రాన్స్‌ఫార్మర్ తరలింపుపై పాఠశాల యాజమాన్యం విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపింది.

వినియోగదారుల వద్దకే విద్యుత్ శాఖ

ప్రజాబాట -- బస్తీబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ శాఖ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, విద్యుత్ పంపిణీ వ్యవస్థలోని లోపాలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం కలుగుతోంది. విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, అంతరాయాలను తగ్గించడం, ప్రమాదాల నివారణ, వినియోగదారుల సంతృప్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని ు+ూాణ-జూ వెల్లడించింది.

ఇండియా రేటింగ్స్ నుంచి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 'ూ+' ఇష్యూయర్ రేటింగ్ -- పటిష్టమైన ఆర్థిక స్థితిగతులు, ఆదాయ అంచనాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రణాళికలకు గుర్తింపు

సైబరాబాద్, నవంబర్ 5, జన తెలంగాణ

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కు ఇండియా రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ 'ూం' ఇష్యూయర్ రేటింగ్‌తో పాటు స్థిరమైన భవిష్యత్ అంచనా (ూఝఎశ్రీవ ూబ్‌శ్రీశీశీఎ)లిలి ను ప్రకటించింది. కార్పొరేషన్ యొక్క బలమైన సంస్థాగత వ్యవస్థ, పటిష్టమైన ఆర్థిక స్థితిగతులు మరియు సమర్థవంతమైన ఆదాయ నిర్వహణకు ఈ రేటింగ్ గుర్తింపుగా నిలుస్తుంది.

కార్పొరేషన్ ఆర్థిక పరిపాలనా పనితీరును సమగ్రంగా పరిశీలించిన అనంతరం ఇండియా రేటింగ్స్ తన అధికారిక వెబ్‌సైట్‌లో జవీజ ఇష్యూయర్ రేటింగ్‌ను ప్రచురించింది. ఈ రేటింగ్ మదింపులో ప్రధానంగా కింది అంశాలను పరిగణనలోకి తీసుకుంది.

2025--26 ఆర్థిక సంవత్సరం తాత్కాలిక ఆర్థిక లెక్కలు (ూతీశీజఅంఅశీఝుశ్రీ ఖీఅఝుఅఎఝుశ్రీ ూఎఎశీబఱ్ం).

-2026--27 ఆర్థిక సంవత్సరం:అర్ధవార్షిక ఆర్థిక లెక్కలు (ఝుశ్రీట్‌ముతీ ఖీఅఝుఅఎఝుశ్రీ ూఎఎశీబఱ్ం).

ఐదేళ్ల ఆదాయ అంచనాలు: రాబోయే ఐదేళ్లలో కార్పొరేషన్‌కు సమకూరే ఆదాయ వనరులు, ఆదాయ వృద్ధి అంచనాలు మరియు ఆర్థిక సుస్థిరత.

ఐదేళ్ల మూలధన వ్యయ ప్రణాళిక:లి రాబోయే ఐదేళ్లలో



చేపట్టనున్న ప్రతిపాదిత మూలధన వ్యయం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు.

జవీజ యొక్క బలమైన సంస్థాగత వ్యవస్థ, అనుకూలమైన ఆర్థిక పరిస్థితులు, సొంత ఆదాయ వనరులపై అధిక ఆధారపడటం, ఆరోగ్యకరమైన ఆదాయ మిగులు (=వజవఅబవ ూబతీజూశ్రీబం), ఆస్తి పన్ను వసూళ్లలో సంతృప్తికరమైన సామర్థ్యం ఈ రేటింగ్‌కు ప్రధాన బలాలుగా నిలిచాయి. అదేవిధంగా, మూలధన నిధుల వినియోగంలో తగిన సామర్థ్యాన్ని కూడా కీలకమైన సానుకూల అంశంగా గుర్తించింది.

భవిష్యత్తులో పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం జవీజ రుణాలు పొందిన పక్షంలో, కార్పొరేషన్‌కు ఉన్న ఆరోగ్యకరమైన నిర్వహణ మిగులు (ూజూవతీఝ్అఅస్త్ర ూబతీజూశ్రీబం) రుణాల తిరిగి చెల్లింపు బాధ్యతలను సమర్థవంతంగా నెరవేర్చేందుకు తగిన స్థాయిలో ఉంటుందని ఇండియా రేటింగ్స్ అభిప్రాయపడింది.

'ూం' రేటింగ్‌తో పాటు స్థిరమైన భవిష్యత్ అంచనాలి జవీజ యొక్క ఆర్థిక క్రమశిక్షణ, సంస్థాగత బలం, సమర్థవంతమైన ఆదాయ సమీకరణ మరియు పటిష్టమైన ఆర్థిక ప్రణాళికకు లభించిన ముఖ్యమైన గుర్తింపు. ఇది కార్పొరేషన్ ఆర్థిక విశ్వసనీయతను మరింత బలోపేతం చేయడంతో పాటు, స్థిరమైన ఆర్థిక నిర్వహణ ద్వారా ప్రధాన మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టే సామర్థ్యంపై విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

ఈ రేటింగ్ జవీజ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తూ, రాబోయే సంవత్సరాల్లో ప్రణాళికాబద్ధమైన పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి, పౌరులకు మెరుగైన మౌలిక వసతులు మరియు పౌర సేవలు అందించేందుకు కార్పొరేషన్ ఆర్థిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

తెలంగాణ మత్స్య రంగ అభివృద్ధికి చీఖీణదీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం

అందించాలి-మంత్రి వాకిటి శ్రీహరి

మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం చేయాలి -- చేపల ఎగుమతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి-మంత్రి వాకిటి శ్రీహరి

ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయే మత్స్యకార కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలి-మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

చీఖీణదీ పాలక మండలి సమావేశంలో కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు మంత్రి వాకిటి శ్రీహరి విజ్ఞప్తితెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు మత్స్యకారుల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (చీఖీణదీ) ద్వారా కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కోరారు.

హైదరాబాద్‌లో గురువారం జరిగిన నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు (చీఖీణదీ) పాలక మండలి సమావేశంలో మంత్రి పాల్గొని తెలంగాణ రాష్ట్ర మత్స్య రంగ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

తెలంగాణ రాష్ట్రానికి గోదావరి, కృష్ణా వంటి రెండు ప్రధాన జీవనదులతో పాటు అనేక రిజర్వాయర్లు, చెరువులు, ఇతర జలవనరులు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ జలవనరులను



సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

మత్స్యకార సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాలని, మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. చేపల ఉత్పత్తి పెంపుతో పాటు వాటి నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న చేపలను ఇతర రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేసేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం కోల్డ్ స్టోరేజ్‌లు, చేపల ప్రాసెసింగ్ యూనిట్లు, ఆధునిక రవాణా సదుపాయాలు, ఎగుమతులకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు చీఖీణదీ ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీనివల్ల మత్స్యకారులకు తమ ఉత్పత్తులకు మెరుగైన ధర లభించడంతో పాటు రాష్ట్రానికి ఆదాయం, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

ఎల్‌నినో ప్రభావంతో మత్స్యకార కుటుంబాలు నష్టపోకుండా కేంద్రం అండగా నిలవాలి-మంత్రి వాకిటి శ్రీహరి

ముఖ్యంగా ఈ డాది ఎల్‌నినో ప్రభావం, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా మత్స్య రంగంపై ఆధారపడిన కుటుంబాలు ఉపాధి, ఆదాయం కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి రాకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్ కు మంత్రి వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రత్యేక సహాయక ప్యాకేజీ, తగిన పరిహారం అందించాలని కోరారు.

మత్స్యకారుల సంక్షేమం, మత్స్య రంగ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం చీఖీణదీ ద్వారా అవసరమైన నిధులు, సాంకేతిక సహకారం, మౌలిక సదుపాయాలు కల్పిస్తే తెలంగాణ మత్స్య రంగం మరింత అభివృద్ధి చెందడంతో పాటు మత్స్యకార కుటుంబాలకు స్థిరమైన ఉపాధి, మెరుగైన జీవన ప్రమాణాలు అందుతాయని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

కొత్త విద్యుత్ కనెక్షన్లకు ఏకరీతి సర్వీస్ లైన్ చార్జీలు

లోడ్ ఆధారంగా నిర్ణీత రుసుములు..

వినియోగదారులకు పారదర్శకత, ముందస్తు స్పష్టత -- ు+ూాణజూ

హైదరాబాద్ నవంబరు 5 జన తెలంగాణ

కొత్త విద్యుత్ కనెక్షన్లు పొందే వినియోగదారులకు సర్వీస్ లైన్ చార్జీల విషయంలో పారదర్శకత, స్పష్టత కల్పించే లక్ష్యంతో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (ు+జు=జ) జారీ చేసిన నిబంధనల మేరకు తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (ు+ూాణజూ) ఏకరీతి సర్వీస్ లైన్ చార్జీల విధానాన్ని అమలు చేస్తోంది.గతంలో ఒక్కో విద్యుత్ కనెక్షన్‌కు విడివిడిగా అంచనాలు రూపొందించి చార్జీలు నిర్ణయించే విధానానికి బదులుగా, ప్రస్తుతం అర్హత కలిగిన కనెక్షన్లకు మంజూరైన విద్యుత్ లోడ్ ఆధారంగా ముందుగానే నిర్ణయించిన రుసుములు వర్తిస్తాయి. దీనివల్ల వినియోగదారులకు కనెక్షన్ పొందే సమయంలో చెల్లించాల్సిన సర్వీస్ లైన్ చార్జీలపై ముందస్తు అవగాహన కలుగుతుంది.ఎల్‌టీ కనెక్షన్లకు వర్తించే సర్వీస్ లైన్ చార్జీలు+జు=జ రెగ్యులేషన్ నం. 01 ఆఫ్ 2026 (19.01.2026) ప్రకారం, ఇప్పటికే విద్యుదీకరించిన నెట్‌వర్క్‌కు ఒక కిలోమీటరు పరిధిలో ఓవర్‌హెడ్ లైన్ ద్వారా సరఫరా పొందే అర్హత కలిగిన కనెక్షన్లకు కింది చార్జీలు వర్తిస్తాయి.1. గృహ విద్యుత్ కనెక్షన్లు (ూ-×):1 కిలోవాట్ వరకు: రూ.5001 నుంచి 5 కిలోవాట్ల వరకు: రూ.500తో పాటు ప్రతి అదనపు కిలోవాట్‌కు రూ.600.5 నుంచి 20 కిలోవాట్ల వరకు: రూ.2,900తో పాటు ప్రతి అదనపు కిలోవాట్‌కు రూ.1,500.2. వాణిజ్య విద్యుత్ కనెక్షన్లు (ూ-××):1 కిలోవాట్ వరకు: రూ.1,000.1 నుంచి 5 కిలోవాట్ల వరకు: రూ.1,000తో పాటు ప్రతి అదనపు కిలోవాట్‌కు రూ.1,200.3. పరిశ్రమల విద్యుత్ కనెక్షన్లు (ూ-×××):20 కిలోవాట్ల వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.4,000.4. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు (ూ-ఎ):ప్రతి కిలోవాట్‌కు రూ.1,000.రైతుల నుంచి ఆర్గనైజేషన్ చార్జీలు (ూ=జ) వసూలు చేయరు.ఈ నిబంధనల పరిధిలోకి వచ్చే అర్హత కలిగిన కనెక్షన్లకు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (ణు) వ్యయాన్ని వినియోగదారులపై విధించరు.11 కేవీ హెచ్‌టీ కనెక్షన్లకు ఏకరీతి చార్జీలు+జు=జ రెగ్యులేషన్ నం. 07 ఆఫ్ 2026 ప్రకారం, ఇప్పటికే ఉన్న విద్యుత్ నెట్‌వర్క్ నుంచి ఒక కిలోమీటరు పరిధిలో సాధారణ ఫీడర్ ద్వారా కనెక్షన్ పొందే అర్హత కలిగిన 11 కేవీ హెచ్‌టీ వినియోగదారులకు కాంట్రాక్ట్ డిమాండ్‌లో ప్రతి కేవీఏకు రూ.4,078 చొప్పున సర్వీస్ లైన్ చార్జీ వర్తిస్తుంది.అయితే, ఒక కిలోమీటరు పరిధిని దాటి చేపట్టాల్సిన నెట్‌వర్క్ విస్తరణ పనులు, 33 కేవీ లైన్ల నిర్మాణం, భూగర్భ కేబుల్ పనులకు ఈ ఏకరీతి చార్జీలు వర్తించవు. ఆయా పనులకు అవసరమైన వాస్తవ వ్యయం ఆధారంగా చార్జీలు నిర్ణయిస్తారు.వినియోగదారులకు ు+ూాణజూ సూచనకొత్త విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకునే ముందు తమ కనెక్షన్ కేటగిరీ, మంజూరయ్యే లోడ్, నెట్‌వర్క్ దూరం ఆధారంగా వర్తించే సర్వీస్ లైన్ చార్జీల వివరాలను సంబంధిత విద్యుత్ శాఖ కార్యాలయంలో తెలుసుకోవాలని ు+ూాణజూ సూచించింది.ఏకరీతి సర్వీస్ లైన్ చార్జీల విధానం ద్వారా విద్యుత్ కనెక్షన్ల మంజూరులో పారదర్శకత పెరగడంతో పాటు, వినియోగదారులకు ముందుగానే ఖర్చులపై స్పష్టత లభిస్తుందని సంస్థ పేర్కొంది.

ఫాక్స్ సాగర్, కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ జంక్షన్‌లలో ఎ-జ×ు× పనులను పరిశీలించిన జవీజ కమిషనర్ -- పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు

సైబరాబాద్, నవంబర్ 5, జన తెలంగాణ

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఎ-జ×ు×) కార్యక్రమం కింద చేపడుతున్న కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కమిషనర్ గురువారం రోజు ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ఫాక్స్ సాగర్ బ్రిడ్జి నిర్మాణ స్థలంతో పాటు కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ జంక్షన్‌లలో కొనసాగుతున్న పనులను ఆమె పరిశీలించారు.

ఈ తనిఖీలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల జోనల్ కమిషనర్లు, చీఫ్ ఇంజనీర్, చీఫ్ సిటీ ప్లానర్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతిపాదిత ఫాక్స్ సాగర్ బ్రిడ్జి నిర్మాణ స్థలంలో భూసేకరణ పురోగతిని కమిషనర్ సమీక్షించారు. ప్రాజెక్టు పనులను సకాలంలో ప్రారంభించి పూర్తి చేసేందుకు నవంబర్ 15, 2026 నాటికి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.

కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ జంక్షన్‌ల వద్ద పనులకు అవసరమైన భూములను ఎటువంటి న్యాయపరమైన లేదా ఇతర భారాలు (జుఅఎబఎఎఝీఅఎవం) లేకుండా అప్పగించేలా వక్ఫ్ బోర్డు మరియు ప్రభావిత ఆస్తుల యజమానులతో సమన్వయం చేసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు. తద్వారా పనుల అమలులో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అలాగే, ఫాక్స్ సాగర్ వద్ద ప్రధాన ఫ్లైఓవర్ నిర్మాణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి 2027 ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ జంక్షన్‌లలో కొనసాగుతున్న పనులను కూడా వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

ఎ-జ×ు× కార్యక్రమం కింద చేపడుతున్న కీలక రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయం, భూసేకరణ సమస్యల పరిష్కారం మరియు నిర్దేశిత గడువులో పనుల పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

డబ్బుల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరిస్తున్నారు

కేటీఆర్ ఓ బ్లాక్ మెయిలర్ :

ప్రభుత్వ విప్ డాక్టర్ బల్మూర్ వెంకట్



హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

డబ్బుల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరిస్తున్నారనీ మండిపడ్డారు

కేటీఆర్ బాధితులు ఫిర్యాదు చేస్తే... ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనీ తెలిపారు

రాష్ట్రంలో కేటీఆర్ అండ్ టీమ్ ప్లాన్ ప్రకారమే...పెట్టుబడిదారులను... వ్యాపారులను... బెదిరిస్తున్నారు

ఓ విషయంపై ముందు కేటీఆర్ ట్వీట్ పెట్టిన తర్వాత...వాళ్ల అనుకూల సోషల్ మీడియా హడావుడి చేస్తూంది

జీవీ రావుకు చెందిన ూూూ కంపెనీ విషయంలోనూ అదే జరిగిందన్నారు

కేటీఆర్ ట్వీట్ పెట్టిన తర్వాత అదే విషయంపై వాళ్ల పేపర్ లో ఆర్టికల్ రావడం ఏంటీ...?

అసలు ూూూ అనే కంపెనీ ఓనర్ జేవీ రావు ను కన్స్ట్రక్షన్ ఫీల్డ్ లోకి తీసుకుని వచ్చింది కేటీఆర్.

2018లో కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలోనే ూూూ కంపెనీకి అనుమతులు ఇచ్చారు.

ఈ కంపెనీల్లో బీఆర్ఎస్ నేతలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రావుకు వాటాలు ఉన్నాయనీ

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగినప్పుడు జేవీ రావు ను డబ్బులు అడిగిన విషయం వాస్తవం కాదా...?

వరంగల్ రైతు గర్జన సభకు కూడా పైసలు ఇవ్వాలని భేదించింది వాస్తవం కాదా....?

ఆయన డబ్బులు ఇవ్వడానికి ఒప్పుకోకపోతే ఇలా భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

ఇదీ కేటీఆర్ బ్లాక్ మెయిల్ బాగోతం,

తెలంగాణలో రియల్ ఎస్టేట్ వాళ్లు రావాలంటేనే భయపెట్టేలా కేటీఆర్ టీమ్ పని చేస్తోందనీ మండిపడ్డారు

దానికి ఉదాహరణ ఈ జీ వీ రావు కంపెనీ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న బ్లాక్ మెయిల్ బెదిరింపులు.

నేను చేసే ప్రతి ఆరోపణపై ఆధారాలు ఉన్నాయి, కాదని చెప్పే దమ్ము కేటీఆర్ కు ఉందా...?

కాంగ్రెస్, బజేపీ కలిసి పనిచేస్తున్నాయని చెప్పడానికి కేటీఆర్ కు, ఆ పార్టీ నేతలకు సిగ్గు ఉండాలన్నారు

ఎంపీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం పని చేసింది బీఆర్ఎస్ కాదా....?

బీజేపీకి బీ ఆర్ఎస్ అవయవదానం చేస్తేనే, తెలంగాణలో బీజేపీ బతుకుతోందనీ

తెలంగాణలో బీఆర్ఎస్ చచ్చిపోయి, బీజేపీకి ప్రాణం పోసిందనీ

విద్యుత్ కొనగోళ్ల విషయంలో విచారణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కేంద్రానికి లేఖ రాశారన్నారు

ఆ విషయం ఎంత వరకు వచ్చిందో.... అందరికీ తెలుసు.

ఇప్పటి ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆ రెండు పువ్వు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో పని చేస్తున్నాయనీ

ప్రజ ల దరూ ఈ విషయాన్ని గమనిస్తున్నారు.

ఇప్పటికైనా కేటీఆర్ బుద్ధి మార్చుకోకపోతే... ప్రజల ముందు తప్పు చేసినవాడిగా నిలబడాల్సి వస్తుంది. అన్నారు

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 06, 2026

38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవోలు జారీ

కుల సంఘాల ప్రతినిధులకు జీవో పత్రాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

కార్తీక మాసంలోనే భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవాలి - ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యం

బీసీలకు కేటాయించిన భూములను ఏ ప్రభుత్వం కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి లేదు.. అవి బలహీన వర్గాల ఆస్తులు - మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్: నవంబర్ 5 జన తెలంగాణ

రాష్ట్రంలో 38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఆయా కుల సంఘాలకు కేటాయించిన భవన నిర్మాణాలకు సంబంధించి రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం మినిస్టర్ క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీ సురేష్ షెట్కర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి, మాజీ ఓబీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సంఘాల ముఖ్య నేతలు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవన నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గతంలో స్థలాలు కేటాయించినప్పటికీ కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని, హెచ్ఎండీఏ సహకారంతో ఆ సమస్యలను పరిష్కరించామని చెప్పారు.

కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను నిర్మాణాలకు అనువుగా తీర్చిదిద్దేందుకు 'రెడీ టు కన్స్ట్రక్షన్' విధానంలో లేఅవుట్లను అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున కుల సంఘాలు ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. కార్తీక మాసంలోనే ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపనలు చేసుకోవాలని కోరారు.

కేవలం స్థలాలు, నిధులు కేటాయించి చేతులు దులుపుకునే ప్రభుత్వం తమది కాదని, భవనాలను నిర్మించి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఏడాది కాలంలోగా లేదా నిర్మాణ పరిస్థితులను బట్టి నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.

నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఇంజనీరింగ్ శాఖ, హెచ్ఎండీఏ సమన్వయంతో కల్పిస్తామని, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేసి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించి ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకుంటామని చెప్పారు.

బీసీల భూములపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

బీసీ కుల సంఘాలకు కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. బీసీలకు కేటాయించిన భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కాకుండా ఏ ప్రభుత్వం కూడా తిరిగి తీసుకునే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

కేటాయించిన నిధులతో నిర్ణీత కాలపరిమితిలో భవన నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత కుల సంఘాలపై కూడా ఉందని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంబంధిత సంఘాల ప్రతినిధులను బాధ్యులుగా చేస్తూ పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణం, నిర్వహణ కోసం ప్రభుత్వం జీవో నంబర్ 14 ద్వారా కొత్త కార్యవర్గాల ఎంపికకు మార్గదర్శకాలు తీసుకొచ్చిందని తెలిపారు. నిర్మాణాలు ప్రభుత్వ నిర్దేశిత నిబంధనల ప్రకారం జరగాలని, భవనాలను బీసీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, వసతి సౌకర్యాలు, గ్రంథాలయాలు, సామాజిక కార్యక్రమాలు, కుల సంఘాల అభ్యున్నతికి ఉపయోగించుకోవాలని సూచించారు.

ఆర్థికంగా స్థోమత ఉన్న కుల సంఘాలు ప్రభుత్వం కేటాయించిన నిధులకు అదనంగా తమ వంతు సహకారం అందించాలని కోరారు. కుల సంఘాల ప్రతినిధులు అంతర్గత విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా ఉండి భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్ నగరంలో పద్మశాలి, పేరక, గౌడ, కాపు తదితర కుల సంఘాల వసతి గృహాల ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని, అదే స్ఫూర్తితో ఇప్పుడు నిర్మించబోయే ఆత్మగౌరవ భవనాలు భవిష్యత్ తరాలకు విద్యా, సామాజిక అభివృద్ధి కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు.

బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంలో అంతర్భాగమని, బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గం, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

వి.హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ...

బీసీ కుల సంఘాలన్నీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించుకోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడం బీసీ వర్గాల అభ్యున్నతిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.

రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా కులాల వారీగా తమ ప్రత్యేకతలను కాపాడుకుంటూనే అన్ని వర్గాలు ఐక్య భావనతో ముందుకు సాగాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు.

గతంలో ముదిరాజ్, మున్నూరు కాపు కులాలకు ఆత్మగౌరవ భవనాలు కేటాయించినట్లుగానే ఇప్పుడు ఇతర బీసీ కుల సంఘాలకు కూడా అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయానికి తోడు కులాల్లో ఆర్థికంగా స్థోమత ఉన్నవారు కూడా తమ వంతు సహకారం అందించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు.

జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ...

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో బీసీ కుల సంఘాలు, సంచార జాతుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ సాంక్షన్ జీవోలు అందించడం అభినందనీయమన్నారు. 40 బీసీ కుల సంఘాలు, 36 సంచార జాతుల కులాలకు కలిపి మొత్తం 76 కులాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి బడ్జెట్ సాంక్షన్ జీవోలు అందించారని పేర్కొన్నారు.

హైదరాబాద్ వంటి మహానగరంలో చదువుకునే బీసీ విద్యార్థులకు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వి.హనుమంతరావులకు బీసీ సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా ఫూలే పేరు పెట్టడం, హైదరాబాద్ నడిబొడ్డున జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలను ముఖ్యమంత్రి స్వయంగా ఆవిష్కరించడం, బీహార్ తర్వాత తెలంగాణలో దేశంలోనే చారిత్రాత్మకంగా కులగణన సర్వే చేపట్టడం వంటి కార్యక్రమాలు బీసీలకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయని అన్నారు.

అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు కేటాయించినట్లుగానే, బీసీలందరూ కలిసి జయంతులు, సభలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలం కేటాయించి సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బీసీ భవన్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలి వి.హనుమంతరావు సూచన

అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తా పరిసరాల్లో ఉస్మానియా యూనివర్సిటీకి సమీపంలో ఇప్పటికే ఉన్న స్థలాన్ని బీసీ అవసరాల కోసం వినియోగించుకోవాలని వి.హనుమంతరావు సూచించారు. ఆ స్థలంలో ఇప్పటికే ఫూలే విగ్రహం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఆ స్థలం కబ్జాలకు గురవుతోందని తెలిపారు.

అక్కడ గ్రంథాలయంతో పాటు రవీంద్రభారతి తరహాలో పెద్ద ఆడిటోరియం నిర్మిస్తే విద్యార్థులకు, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ రాశానని, మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ప్రత్యేక చొరవ తీసుకుని ఆ స్థలాన్ని బీసీ అవసరాలకు సద్వినియోగం చేసేలా చూడాలని కోరారు.

బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు కేవలం భవనాలుగా కాకుండా విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ఆకాంక్షించారు.

ఆకట్టుకునేలా తెలంగాణ ఇన్వెస్ట్ సమ్మిట్

డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్

రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, క్లైమేట్ కాంక్లేవ్‌లకు ప్రత్యేక ఏర్పాట్లు

సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న సమ్మిట్ ఏర్పాట్ల పురోగతిని అధికారులు వివరించారు. సమ్మిట్ వేదిక, వివిధ హాల్స్, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మంత్రులకు, అధికారులకు పలు సూచనలు చేశారు.

గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతినిధులు విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే రిజిస్ట్రేషన్, పాస్‌ల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. సమ్మిట్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ముందుగానే ప్రతినిధులకు అందజేయాలన్నారు. సదస్సుకు వచ్చే ప్రముఖులు, అన్ని రంగాల ప్రతినిధులకు వేదికలోకి ప్రవేశించినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

సమ్మిట్‌లో ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారితోపాటు భద్రతా అధికారిని నియమించాలని సీఎం సూచించారు. గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సూచించారు. పెట్టుబడి ఒప్పందాలు చేసుకునేందుకు, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానాలు అందించాలన్నారు. నవంబర్ 15 నాటికి సమ్మిట్ ఏర్పాట్ల పూర్తి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గత ఏడాది తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గతంలో ఒక ఎక్స్‌పో హాల్ ఉండగా ఈసారి ఆరు ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారు.

పెట్టుబడులు, పరిశ్రమలు, ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ సమ్మిట్ కార్యక్రమాలను రూపొందించారు. సమ్మిట్‌లో భాగంగా రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌ల ఏర్పాట్లను అధికారులు వివరించారు.

రక్షా ఎక్స్‌పోలో రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్షం, సైబర్ సెక్యూరిటీ రంగాలకు చెందిన ఆధునిక పరికరాలు, డ్రోన్లు, రోబోటిక్స్ ప్రదర్శించనున్నారు. వైమానిక విన్యాసాలు కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రక్షా ఎక్స్‌పోలో పాల్గొనేందుకు 575 సంస్థలను ఆహ్వానించగా, ఇప్పటివరకు 49 సంస్థలు ముందుకు వచ్చాయి.యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాలకు సంబంధించి ఇండియా జాయ్--2026 నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

స్టార్టప్‌ల కోసం ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేసి 136 స్టార్టప్‌ల ఆవిష్కరణలను ప్రదర్శించేలా ప్రణాళిక రూపొందించారు. తెలంగాణ ఇన్నోవేషన్ స్టార్టప్ ఛాలెంజ్‌లో భాగంగా వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు నవంబర్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి 60 కంపెనీల ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల పెవిలియన్‌లో ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయ డ్రోన్లు, పాడి, మత్స్య, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు.తెలంగాణ చరిత్ర, సంస్కృతి, చేనేత, బతుకమ్మ, కాకతీయుల శిల్పకళతోపాటు రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలను ప్రతిబింబించేలా ప్రత్యేక తెలంగాణ పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నారు.గ్లోబల్ సమ్మిట్‌లో పర్యాటక రంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రతినిధులను ఆకట్టుకునేలా ప్రదర్శించాలన్నారు.

విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ఎడ్యుకేషన్ ఎక్స్‌పో నిర్వహిస్తున్నారు. 'నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు' తెలంగాణ విద్యారంగం ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్‌లో చర్చలు జరగాలని సీఎం సూచించారు. మూడు రోజుల సమ్మిట్‌లో నాలుగు ప్రధాన హాళ్లలో 52 రంగాలవారీ సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

సమ్మిట్ నిర్వహణ కోసం 25 రంగాలవారీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లను ఏర్పాటు చేశారు. దాదాపు 3,500 ఆహ్వానాలను పంపించారు. అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, వసతి, ప్రొటోకాల్, భద్రత, ప్రదర్శనల నిర్వహణ కోసం పది అధికారుల కమిటీలను ఏర్పాటు చేశారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, డి. శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ సభ్యులుగా ఉన్న మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాట్ల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎం సూచించారు.

ఎల్‌నినో సవాళ్లపై తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్

ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ మార్పులు, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు డిసెంబర్ 8న ప్రత్యేకంగా తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. ఈ సదస్సులో దాదాపు 200 మంది శాస్త్రవేత్తలు, రైతులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొననున్నారు. కరువును తట్టుకునే వ్యవసాయం, పశు సంరక్షణ, తాగునీటి భద్రత, అధిక ఉష్ణోగ్రతల నుంచి రక్షణ, అడవులు, జీవవైవిధ్య పరిరక్షణ, వ్యర్థాలను సంపదగా మార్చడం వంటి ఐదు ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. వాతావరణ మార్పులపై గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేకంగా చర్చ జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే వాతావరణ మార్పుల కారణంగా ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణ చర్యలతోపాటు దీర్ఘకాలిక పరిష్కారాలను రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కరువు, వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించే దిశగా ఈ సదస్సు నిర్ణయాత్మక పాత్ర పోషించాలని సీఎం అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సీఎం, డిప్యూటీ సీఎం తోపాటు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయష్ రంజన్, గ్లోబల్ సమ్మిట్ అధికారుల కమిటీల సభ్యులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

భారత ఎన్నికల సంఘం మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి నూతన ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఫారం-18 ద్వారా దరఖాస్తులు స్వీకరించేందుకు 28.09.2026, 15.10.2026 మరియు 25.10.2026 తేదీలలో బహిరంగ నోటీసులు జారీ చేయడం జరిగింది.

ఫారం-18 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించేందుకు నియమించబడిన అధికారులు మరియు బూత్ స్థాయి అధికారులు (దీూలు) సంబంధిత దరఖాస్తుదారులు అందించిన చిరునామాలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించేందుకు అధికారం కలిగి ఉన్నారు.

అయితే, కొన్ని గేటెడ్ కమ్యూనిటీలు, విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు మరియు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు తమ ప్రాంగణాల్లోకి బూత్ స్థాయి అధికారులు మరియు సంబంధిత అధికారులను అనుమతించకపోవడం వల్ల క్షేత్రస్థాయి పరిశీలనకు ఆటంకం కలుగుతున్నట్లు హైదరాబాద్ జిల్లా జిల్లా ఎన్నికల అధికారి మరియు జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి వచ్చింది.

ఈ నేపథ్యంలో, గేటెడ్ కమ్యూనిటీలు, విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు మరియు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల యాజమాన్యాలు, సంబంధిత అధికారులను మరియు పర్యవేక్షక అధికారులను తమ ప్రాంగణాల్లోకి అనుమతించి, ఫారం-18 దరఖాస్తుల ధృవీకరణకు సహకరించాలని కోరడమైనది.

అలాగే, మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసేందుకు ఎటువంటి ఆటంకాలు కల్పించకుండా పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జీహెచ్ఎంసీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

గంధంగూడ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో 16గంధంగూడ ఎంవీఏకు పెరిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సామర్థ్యం పెంపు -- ౨+ూాణజూ



హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

రాజేంద్రనగర్ డివిజన్, రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గంధంగూడ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, 12.5 ఎంవీఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 16 ఎంవీఏకు పెంచారు. ౨ూ= జుఅష్ట్రుఅఎవఎవఅ్ ూఎష్ట్రవఎవ కింద చేపట్టిన ఈ పనులను గురువారం ఉదయం 9:25 గంటలకు విజయవంతంగా ప్రారంభించారు.

౨+ూాణజూ డైరెక్టర్ (ఆపరేషన్స్) డాక్టర్ ఎన్. నర్సింహులు గారి చేతుల మీదుగా ఈ నూతన 16 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జజు/రాజూవతీఘ్అశీఅం/== జోన్ గోపయ్య గారు, ూజు/రాజూవతీఘ్అశీఅం/=ఘుయవఅఎతీఘుఅఘుస్త్రుతీ రవి ప్రసాద్ గారు, ణజు/రాజూవతీఘ్అశీఅం/=ఘుయవఅఎతీఘుఅఘుస్త్రుతీ గరికమంట రాజు గారితో పాటు ణజు/రాతీశీవష్అశీఅ డ ౨=జు, ణజు/రాఅఅవం, రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన ఏడీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గంధంవాడ ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం, భవిష్యత్తులో పెరగనున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సామర్థ్య పెంపు చేపట్టారు. 12.5 ఎంవీఏ నుంచి 16 ఎంవీఏకు సామర్థ్యం పెరగడంతో అదనంగా 3.5 ఎంవీఏ విద్యుత్ లోడ్‌ను అందించే అవకాశం కలుగుతుంది.

ఈ అభివృద్ధి ద్వారా గంధంగూడ సెక్షన్ పరిధిలోని గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులకు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు దోహదపడుతుంది. అలాగే భవిష్యత్తులో పెరిగే విద్యుత్ లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుంది.

సైబరాబాద్ మున్సిపల్ కార్ప క్యూర్ (జఖ=జు) ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం

సైబరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

హైదరాబాద్: హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (౧+జూ) కార్యాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డ అర్బన్ డెవలప్‌మెంట్ (హీూడఖణ) స్పెషల్ చీఫ్ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, ౫ూూ అధ్యక్షతన జరిగిన క్యూర్ (జఖ=జు) ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కమిషనర్ హాజరయ్యారు.

ఈ సమావేశంల క్యూర్ చట్టం (జఖ=జు ూష్) అమలు, క్యూర్ ప్రాంత పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఏజెన్సీల మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.

ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొని చర్చల్లో భాగస్వాములయ్యారు.

54 గోవా మద్యం బాటిల్ లో పట్టివేత..

హైదరాబాద్ నవంబరు 5 జన తెలంగాణ



హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ టీం రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ సమీపంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. గోవా నుంచి నాడ్యూటీ పెయిడ్ లిక్కర్ వస్తుందని సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ టీం రోడ్డుపై వాహనాలు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో గోవాకు చెందినటువంటి 54 మద్యం పార్టీలను స్వాధీనం చేసుకున్నారు.

45.5 లీటర్ల లిక్కర్ గా అంచనా వేశారు. మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు గ్రేటర్ హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్ తెలిపారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 06, 2026

మినిస్టర్ క్వార్టర్స్ 38 బీసీ కుల సంఘాల ఆత్మ గౌరవ భవనాలకు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో పత్రాలను వివిధ కుల సంఘాలకు అందేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు వి హనుమంతరావు, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి, మాజీ ఓబీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు ముఖ్య నేతలు బిసి సంక్షేమ శాఖ అధికారులు

మంత్రి పొన్నం ప్రభాకర్‌లిమాట్లాడుతూ

రాష్ట్రంలో 38 బీసీ కుల సంఘాల భవన నిర్మాణాలకు గతంలో కేటాయించిన రూ.88.50 కోట్ల నిధులకు సంబంధించి సంబంధిత సంఘాలకు ప్రభుత్వం జీవోలు జారీ చేసింది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు భవన నిర్మాణాలను వేగవంతం చేస్తున్నాం. అని పేర్కొన్నారు

గతంలో స్థలాలు కేటాయించినా నిర్మాణాలకు అనువుగా లేని పరిస్థితిని హెచ్ఎండీఏ సహకారంతో పరిష్కరించాం.

కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను భవన నిర్మాణాలకు సిద్ధంగా ఉండేలా రెడీ టు కన్స్ట్రక్షన్ విధానంలో లేఅవుట్లు అభివృద్ధి చేశాం. అని అన్నారు

కేటాయించిన నిధులతో కుల సంఘాలు వెంటనే భవన నిర్మాణాలు చేపట్టాలి.

కార్తీక మాసంలోనే కుల సంఘాల భవనాలకు శంకుస్థాపనలు చేసుకోవాలని సూచిస్తున్నాం.

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా భవన నిర్మాణాల ప్రగతిపై సమీక్ష నిర్వహిస్తాం. అని

నిర్మాణాల పురోగతిని నెలవారీగా పర్యవేక్షిస్తూ ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకుంటాం.

భవన నిర్మాణాలను ఏడాది కాలంలో లేదా నిర్మాణ పరిస్థితులను బట్టి నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. అన్నారు

కేవలం నిధులు, స్థలాల కేటాయింపులతో సరిపెట్టుకోకుండా భవనాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

ఇంజనీరింగ్ శాఖ, హెచ్ఎండీఏ సమన్వయంతో నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులు కల్పిస్తాం.

సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేసి నిర్మాణాల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటాం.

పేద బీసీ విద్యార్థుల స్కిల్ డెవలప్‌మెంట్, వసతి సౌకర్యాలు, కుల సంఘాల సామాజిక కార్యక్రమాలకు ఈ భవనాలు ఉపయోగపడాలన్నారు

భవనాల నిర్వహణ, నిర్మాణాల పర్యవేక్షణ కోసం కొత్త కార్యవర్గాల ఎంపికకు సంబంధించి ప్రభుత్వం జీవో నంబర్ 14 తీసుకొచ్చింది.

లిబీసీలకు కేటాయించిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కాదు.. ఏ ప్రభుత్వం కూడా తిరిగి తీసుకునే పరిస్థితి ఉండదన్నారు

బీసీలకు కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు.

లిబీసీలకు కేటాయించిన భూములు బలహీన వర్గాల ఆస్తి.. వాటి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందనీ తెలిపారు

కేటాయించిన స్థలాల్లో నిధులతో భవనాలు నిర్మించి, నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయడమే మా సంకల్పం.

నిర్మాణాల్లో జాప్య జరిగితే సంబంధిత సంఘాల ప్రతినిధులను బాధ్యులుగా చేస్తూ నిర్మాణాలు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటాం. అని తెలిపారు

ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు స్థలాలు కేటాయించి వదిలిపెట్టే ప్రభుత్వం మాది కాదు.

బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంలో అంతర్భాగం.

బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు

హైదరాబాద్ నగరంలో పద్మశాలి, పేరక, గౌడ, కాపు తదితర కుల సంఘాల వసతి గృహాల ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారు. అని పేర్కొన్నారు

అదే స్ఫూర్తితో ఇప్పుడు నిర్మించే బీసీ కుల సంఘాల భవనాలు భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలి.

ఆర్థికంగా స్థోమత ఉన్న కుల సంఘాలు ప్రభుత్వం కేటాయించిన నిధులకు అదనంగా తమ వంతు సహకారం అందించాలన్నారు

కుల సంఘాల ప్రతినిధులు అంతర్గత విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా ఉండి భవన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి.

బీసీ కుల సంఘాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం తరఫున నూటికి నూరు శాతం సహకారం అందిస్తాం. అని అన్నారు

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గం, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తరఫున బీసీ కుల సంఘాల ప్రతినిధులందరికీ శుభాకాంక్షలు.

శుద్ధి చేసిన నీటి నాణ్యతపై రాజీ పడొద్దు: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

నానక్‌రామ్‌గూడ, ఖాజాగూడ ఎస్టీపీలను సందర్శించిన ఎండీ

బౌల్డర్ హిల్స్‌కు శుద్ధి చేసిన నీటి సరఫరా పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలి

ఎస్టీపీల వద్ద నీటి నాణ్యత వివరాలు కనిపించేలా ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ



మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీలు) నుంచి సరఫరా చేసే శుద్ధి చేసిన నీటి నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుద్ధి చేసిన నీటిని నిర్మాణ రంగం, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ తదితర తాగేతర అవసరాలకు విస్తృతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం నానక్‌రామ్‌గూడ, ఖాజాగూడ ఎస్టీపీలను సందర్శించిన ఆయన.. శుద్ధి చేసిన నీటి నాణ్యత, గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ఫిల్లింగ్ స్టేషన్లు, సరఫరా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.

నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలి..

అనంతరం ఖాజాగూడ ఎస్టీపీని సందర్శించిన ఎండీ.. శుద్ధి చేసిన నీరు బయటకు విడుదలయ్యే అవుట్‌లెట్‌ను పరిశీలించారు. నీటి శుద్ధి ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, పునర్వినియోగానికి అనుకూలతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

శుద్ధి చేసిన నీరు పునర్వినియోగానికి నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో నిరంతరం పరీక్షించాలని ఆదేశించారు. బీవోడీ (దీూణ), సీవోడీ (జూణ), టీఎస్ఎస్ (ఝూ), పీహెచ్ (జూఎ) తదితర నాణ్యత పారామీటర్లను క్రమం తప్పకుండా పరిశీలించి, ఫలితాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. నీటి శుద్ధి ప్రక్రియలో ప్రతి దశలోనూ ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు.

ట్యాంకర్ల రాకపోకలకు అనువుగా ఫిల్లింగ్ స్టేషన్లను అభివృద్ధి చేయాలి..

ఎస్టీపీల వద్ద గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ఫిల్లింగ్ స్టేషన్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ట్యాంకర్లు లోపలికి ప్రవేశించడం, నీటిని నింపుకోవడం, తిరిగి బయటకు వెళ్లడం వంటి ప్రక్రియల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకోసం ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద అంతర్గత రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు, ట్యాంకర్లు సులభంగా రాకపోకలు సాగించేందుకు తగిన స్థలం, మలుపులు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. ఒకేసారి ఎక్కువ ట్యాంకర్లు వచ్చినా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, నీటి నింపే ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా మౌలిక సదుపాయాలను కల్పించాలని స్పష్టం చేశారు. ఇతర ఎస్టీపీలకు ఆదర్శంగా నిలిచేలా ఫిల్లింగ్ స్టేషన్లను మోడల్ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎస్టీపీల వద్ద ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు..

ప్రతి ఎస్టీపీ వద్ద శుద్ధి చేసిన నీటి నాణ్యత వివరాలు అందరికీ స్పష్టంగా కనిపించేలా ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఎండీ అధికారులను ఆదేశించారు. నీటి నాణ్యతకు సంబంధించిన బీవోడీ, సీవోడీ, టీఎస్ఎస్, పీహెచ్ తదితర పారామీటర్లు డిజిటల్ స్క్రీన్లపై ప్రదర్శించాలని సూచించారు. నీటి నాణ్యతపై పారదర్శకత పెంచడంతో పాటు, వినియోగదారులకు నమ్మకం కలిగించేలా ఈ ఏర్పాట్లు ఉండాలన్నారు.

శుద్ధి చేసిన నీటి పునర్వినియోగాన్ని పెంచడం ద్వారా విలువైన తాగునీటిని ఆదా చేయవచ్చని ఎండీ పేర్కొన్నారు. ముఖ్యంగా నిర్మాణ రంగం, వాణిజ్య సంస్థలు, భారీ వినియోగదారులు తాగేతర అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల వినియోగాన్ని విస్తరించడంతో పాటు, ఎస్టీపీల నిర్వహణలో నాణ్యత, పారదర్శకత, నిరంతర పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జలమండలి ఎస్టీపీ సీజియం పద్మజ, జిఎమ్ సుబ్బారాయుడుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టు నుండి వ్యాపారవేత్తగా... శ్రీ బోన్ సెట్టింగ్ షాప్ అట్టహాసంగా ప్రారంభం!



సమాజంలో కలం ద్వారా ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తి, తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జర్నలిస్ట్... ఇప్పుడు సేవారంగంలోకి అడుగుపెట్టారు. చేతి వృత్తి నైపుణ్యంతో ప్రజల నొప్పులకు ఉపశమనం కలిగించే బృహత్తర లక్ష్యంతో ముందుకు రావడం అభినందనీయమని పలువురు జర్నలిస్టులు కొనియాడారు.

షాద్‌నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో, ఆటో స్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ బోన్ సెట్టింగ్ షాప్' గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ వేడుకకు శ్రీకాంత్ తోటి జర్నలిస్ట్ మిత్రులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి సందడి చేశారు.

ఘనంగా ప్రారంభోత్సవం.. సత్కారాలు

నూతనంగా ప్రారంభమైన ఈ బోన్ సెట్టింగ్ షాప్ నిర్వాహకులు, జర్నలిస్ట్ జంగం శ్రీకాంత్‌ను ఆయన మిత్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సురేష్, రమేష్, వెంకటేష్, మురళి, మల్లేష్‌లతో పాటు కరాటే మాస్టర్ అహ్మద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీకాంత్‌ను శాలువాలతో సత్కరించి, తమ హృదయపూర్వక శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజేశారు.

మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి: మిత్రుల ఆకాంక్ష

ఈ సందర్భంగా విచ్చేసిన జర్నలిస్ట్ మిత్రులు మాట్లాడుతూ... "జర్నలిజం రంగంలో తనకంటూ ఒక పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న శ్రీకాంత్, ఇప్పుడు ఈ బోన్ సెట్టింగ్ (ఎముకల వైద్యం/సవరణ) రంగంలోకి ప్రవేశించడం తన ప్రత్యేక నైపుణ్యంతో వ్యాపార రంగంలోనూ శ్రీకాంత్ అడుగులు విజయవంతమై, భవిష్యత్తులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు స్థానికులు, శ్రీకాంత్ శ్రేయోభిలాషులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వ్యాపార కేంద్రానికి విజయాకాంక్షలు తెలిపారు.

బయో మెడికల్ వ్యర్థాలపై డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ విద్యార్థుల సర్వే

- ములుగు జిల్లాలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పరిశీలన
- విద్యార్థుల సామాజిక సేవలను అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు ములుగు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ, ఆసుపత్రుల్లోని



సౌకర్యాలపై రెండు రోజుల పాటు సర్వే నిర్వహించారు.

హైదరాబాద్‌కు చెందిన ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అప్పగించిన బయో మెడికల్ వేస్ట్ గ్యాప్ అనాలసిస్ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 3, 4 తేదీల్లో ఈ సర్వే చేపట్టారు. కళాశాలకు చెందిన 20 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ములుగు జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న 20 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి అక్కడి పరిస్థితులను, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ తీరును పరిశీలించారు. సర్వే వివరాలను నివేదికల రూపంలో రూపొందించి ఆన్‌లైన్ ద్వారా సంబంధిత సంస్థకు సమర్పించారు.

కాలేజియేట్ ఎడ్యుకేషన్, వైద్య శాఖల ఆదేశాల మేరకు సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రేణుక, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్. వెంకటయ్య అభినందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడే సమాజంలోని సమస్యలపై అవగాహనతో పాటు క్షేత్రస్థాయి అనుభవం లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా, శ్రీకాంత్, రమేష్, సంపత్, శ్రీధర్, జీవవేణి, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల ఆత్మ గౌరవ భవనాల పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నము

హైదరాబాధ్ నవంబర్ 5 జన తెలంగాణ

శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి మాట్లాడుతూ

బీసీల ఆత్మ గౌరవ భవనాల పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ

బీసీ బిడ్డ అయిన మంత్రి పొన్నం బీసీలా ఆత్మగౌరవం దెబ్బ తీస్తున్నాడు.

ఆనాడు దీజ ల ఆత్మగౌరవం కాపాడాలని కేసీఆర్ ఆత్మగౌరవ స్థలాలు ఇచ్చారు అని పేర్కొన్నారు

కాంగ్రెస్ పార్టీ బీసీ లా ద్రోహి పార్టీలా మారింది.

మూడేళ్లుగా రాష్ట్రంలో సర్వ భ్రష్ట ప్రభుత్వం నడుస్తుందనీ

నీళ్లను ఒడిసిపట్టలేక రాష్ట్రంలో కరవు తెచ్చారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్రానికి అలానే అన్యాయం జరిగిందనీ గుర్తు చేశారు

ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనలో అన్యాయం జరుగుతుంది.

బొగ్గు ఉన్నప్పటికీ కరెంట్ ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్.

కేసీఆర్ ప్రభుత్వంలో సంక్షేమ పాలన అందించాము. అని అన్నారు

రేవంత్ రెడ్డి పాలన మొత్తం సర్వ భ్రష్ట పాలనే.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణిచివేస్తుంది.

ఢిల్లీకి గులాంగిరి చేసే పాలన కొనసాగుతుందనీ తెలిపారు

మాజీ మంత్రి గంగుల కమలాకర్ . మాట్లాడుతూ

2011 , 2012 సంవత్సరంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి. అని

బీసీలు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు భవనాలు అడిగితే ఆనాడు ఎకిలిగా నవ్వారు.

2018లో జీవో 189 బీసీల ఆత్మ గౌరవం కాపాడేందుకు తెచ్చాము.అని తెలిపారు

97.5 కోట్ల రూపాయలు కేసీఆర్ ఇచ్చారు. అని గుర్తు చేశారు

కోకాపేట్ లో బీసీ ఆత్మ గౌరవ భవనం కేసీఆర్ ఇచ్చారు.

బీసీలకు కడుపునిండా అన్నం పెట్టిన నాయకుడు కేసీఆర్. అని అన్నారు

ప్రభుత్వ భూములను ఆయా సంఘాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది.

ప్రతి కులానికి ఒక ట్రస్ట్ ఉండాలని కేసీఆర్ చెప్పారు.

బిసిల పై ఆధిపత్యం , అజమాయిషీ ఉండకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం భవనాలు ఇచ్చింది.

29 తారీఖు కాంగ్రెస్ ప్రభుత్వం చీకటి జీవో ఇచ్చింది.

జీవో నంబర్ 14 తో ఆత్మ గౌరవ భవనాలు తీసుకునేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైందనీ పేర్కొన్నారు

కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేసే ప్రయత్నమే జీవో 14.

బీసీలు బానిసలుగా బ్రతికేలా జీవో 14 తెచ్చారనీ

బీసీల వ్యతిరేక జీవో ఈ ప్రభుత్వం తెచ్చింది.

బీసీల ఆత్మ గౌరవం పై కాంగ్రెస్ ప్రభుత్వం దాడి చేస్తుందనీ తెలిపారు

జీవో 14 పై బిఆర్ఎస్ నిరసన తెలియజేస్తున్నాము.

జీవో 14 పై రద్దు చేయాలని బిఆర్ఎస్ డిమాండ్.

త్వరలోనే ఛలో కోకాపేట్ కార్యక్రమం బిఆర్ఎస్ తీసుకుంటుందనీ తెలిపారు

ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్ మాట్లాడుతూ

భారతదేశ అస్తిత్వం కాపాడాలని మారోజు వీరన్న మంచి పుస్తకం రాశారు. అని అన్నారు

బీసీలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని కేసీఆర్ ఆలోచన చేశారు.

4 వేల కోట్ల రూపాయల విలువైన భూములను కేసీఆర్ ఇచ్చారనీ గుర్తు చేశారు

కేసీఆర్ ఇచ్చిన భూములను కొల్లగొట్టేందుకు సిద్ధమయ్యారు.

బీసీల గొంతు కోసేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైంది.

కత్తి రేవంత్ రెడ్డి అయితే కోసేది మాత్రం పొన్నం ప్రభాకరే. అని ఆరోపించారు

బీసీలు అసమర్థులని సన్యాసి రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు.

60 శాతం బీసీల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనీ

బీసీ ఝూ , ఝూ లు జీవో 14 చదివితే బీసీలకు జరిగే అన్యాయం తెలుస్తుంది.

సెలెక్షన్ కమిటీలో బీసీ కమిషన్ చైర్మన్ లేదనీ

కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది రేవంత్ రెడ్డి....?

కేసీఆర్ ఇచ్చిన ఆత్మ గౌరవ భవనాల పై కమిటీల పెత్తనం ఏంటి రేవంత్ రెడ్డి.

కామారెడ్డి డిక్లరేషన్ లో ఈ అంశం లేనే లేదు.

తడిగుడ్డతో బీసీల గొంతు కోసేందుకు రేవంత్ రెడ్డి సిద్ధమయ్యాడనీ ఆరోపించారు

రాజకీయ సమావేశాలకు వీల్లేదని జీవో 14 తెచ్చారనీ

రాజ్యాంగం పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ దీని పై ఏం సమాధానం .

తలా తోక లేని తుగ్లక్ పాలనలో అడ్డమైన జీవో లు తెస్తున్నారు.

జీవో 14 రద్దు చేయాలని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుందనీ

జీవో 14 రద్దు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైట్ చెయ్యాలి. అని పేర్కొన్నారు

మంత్రి పొన్నం ప్రభాకర్ కు భయం వేస్తే బిఆర్ఎస్ బీసీ బిడ్డలు అండగా ఉంటారనీ

కమ్యూనిటీ హాల్స్ పై ప్రభుత్వ పెత్తనం ఏంటో...?

రేవంత్ రెడ్డి దొర పాలన అహంకారంతోనే జీవో 14 తెచ్చారు.

జీవో 14 రద్దు అయ్యేంత వరకు బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుంది.

బీసీ హక్కులను కాలరాసే జీవో 14 ను చించివేస్తున్నాము అని అన్నారు

(ప్రెస్ మీట్లో జీవో 14 ప్రతులను చించేసిన దాసోజు శ్రవణ్)

బిఆర్ఎస్ఎల్పీ విప్ కె .పి .వివేకానంద

అన్ని వర్గాల ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతకాలని బీసీలకు ఆత్మ గౌరవ భవనాలు కేసీఆర్ ఇచ్చాడనీకే వ్యక్తం చేశారు

ఎవరు ఊహించని విధంగా అనేక కులాల వారికి ప్రోత్సాహకాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ ది.

బీసీలకు అవమానకరంగా జీవో 14 ఈ ప్రభుత్వం తెచ్చిందనీ

జీవో 14 రద్దు చేసేంత వరకు బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది.

భూమి ఎక్కడ కనిపిస్తే అక్కడ రేవంత్ రెడ్డి వాలి పోతున్నాడు.

పొద్దున లేస్తే భూముల పైనే రేవంత్ రెడ్డి కన్ను. అని

బీసీలకు కేటాయిస్తామన్న నిధులు ఎక్కడ....?

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కింది.

విలువైన బీసీ ఆత్మ గౌరవ భవనాల పై రేవంత్ రెడ్డి కన్ను పడింది.

వాటిని అమ్మేయాలనే రేవంత్ జీవో 14 తెచ్చారనీ

భూములు అమ్ముతూ ఢిల్లీకి రేవంత్ రెడ్డి మూటలు మోస్తున్నాడు.

రాష్ట్రం రియల్ ఎస్టేట్ బ్రోకర్ చేతుల్లోకి పోయింది.

జీవో 14 ను బిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది ..ఎత్తివేసేదాకా పోరాటం చేస్తాం . అని అన్నారు

దాశరథి కృష్ణమాచార్యకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘన నివాళి

తెలంగాణ అస్తిత్వాన్ని అక్షరాల్లో ఆవిష్కరించిన మహాకవి దాశరథి

హైదరాబాద్ నవంబర్ 5 జన తెలంగాణ

తెలంగాణ సాహితీ వైభవానికి, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన మహాకవి, సంఘ సంస్కర్త దాశరథి కృష్ణమాచార్య వర్ధంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని తన కలంతో ప్రపంచానికి చాటిన దాశరథి చిరస్మరణీయుడని ఆయన కొనియాడారు.

'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అంటూ తెలంగాణ గొప్పతనాన్ని, ప్రజల ఆకాంక్షలను తన కవిత్వంలో ప్రతిబింబించిన దాశరథి, అక్షరాలనే ఆయుధాలుగా మలిచి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపిస్తూ, తెలంగాణ విముక్తి పోరాటంలో సాహిత్యం ద్వారా కీలక పాత్ర పోషించిన ధీశాలి అని స్మరించుకున్నారు.

దాశరథి రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, తెలంగాణ భాష, సంస్కృతి, అస్తిత్వ పరిరక్షణకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఆ మహాకవి ఆశయాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 06, 2026

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి,

•జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగది, భోజనశాల పరిశీలించి, విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యా బోధన అందించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి. విద్యార్థినులకు గణితంలో అందిస్తున్న బోధన, వారి అభ్యసన స్థాయిని పరిశీలించి పలు సూచనలు చేశారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, అధికారుల తో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రభుత్వ భూముల పరిరక్షణ అంశాలను పరిశీలించారు. ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా నిరంతరం పర్యవేక్షించాలని, ఆక్రమణలు గుర్తించినట్లయితే వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పట్టణంలోని కృష్ణా మందిర్ రోడ్డు నం.2 లో ధనలక్ష్మి ట్రేడర్ వారు ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 430 రూపాయలు, స్టీమ్ రైస్ ను 1 వేయి 560 రూపాయలు, హెచ్.ఎం.టి. స్టీమ్ రకం బియ్యం బస్తా 1 వేయి 898 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు. జిల్లాలోని మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ప్రాంతాలలో ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, భీమారం, శక్తి పేట ప్రాంతాలలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్కెట్ ధరలతో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కటే తక్కువ ధరకు నాణ్యమైన బియ్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యుత్, త్రాగునీరు, సాగునీటి వినియోగంలో పొదుపు పాటించాలని తెలిపారు. రైతులు తక్కువ నీటి అవసరం ఉన్న జొన్న, మొక్కజొన్న, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలలో నీటి వృధాను అరికట్టాలని, విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని, అవసరంలేని సమయంలో ఫ్యాన్లు, లైట్లు ఆపివేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 11 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించడం జరిగిందని, నేలను తేమ శాతం, పంటలపై ప్రభావం, లోటు వర్షపాతం అంశాలను ప్రామాణికంగా తీసుకొని శాస్త్రీయంగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.తాండూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ తో కలిసి సందర్శించి ప్రభుత్వ భూముల పరిరక్షణపై అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించినట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆక్రమణదారులకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూభారతి దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ నాయబ్ తహసీల్దార్ కల్పన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డొనూరు సెగ్మెంట్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న వైసీపీ మండల అధ్యక్షుడు



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం డొనూరు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం డొనూరు సెగ్మెంట్ పరిధిలోని పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆయన ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొని తమకు నచ్చిన అభ్యర్థులను ఎన్నుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

చమర్తి సుబ్బరాజు కు నివాళులు అర్పించిన ఒంటిమిట్ట దేశం నేతలు..



రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తండ్రి గురువారం అకస్మికంగా గుండె పోటుతో మృతి చెందిన చమర్తి సుబ్బరాజు భౌతికాయానికి రాయచోటి పట్టణంలోని రాజు విద్యాసంస్థల ప్రాంగణంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. గతంలో సుబ్బరాజు తో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా జగన్ రాజ్ కుమారుడు లోకేష్ రాజుతో వారు పంచుకోవడం జరిగింది. మృతి చెందిన సుబ్బరాజు పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని నాయకు లు తెలిపారు.

సుబ్బరాజు భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య మామిళ్ళ ఈశ్వరయ్య పామూరు సుబ్రమణ్యం గంగ పేరూరు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకై కృషి చేయాలి : మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.

- ఈనెల 19వ తేదీ నుంచి గ్రామ గ్రామాన ప్రజా సమస్యలపై పాదయాత్ర.



బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. బయ్యారం క్రాస్ రోడ్ నందు గల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రేగా కాంతారావు హాజరైన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల నమోదులో అలసత్వం వహించద్దని, మండల వ్యాప్తంగా పట్టభద్రుల ఓటు నమోదులో 70% లక్ష్యాన్ని సాధించడం హర్షించదగ్గ విషయమని కార్యకర్తల కృషిని ప్రశంసించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని, ఏజెన్సీ ప్రాంత నిధులను దారి మళ్లించి సంక్షేమ పథకాల అమలులో విఫలమయ్యారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నిరుద్యోగులు, విద్యార్థులు, పట్టభద్రులు ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, మళ్లీ కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈనెల 19వ తేదీ నుంచి ప్రజా సమస్యలపై గ్రామ గ్రామాన యాత్ర ను కార్యకర్తల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా చేపట్టనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ రవిశేఖర్ వర్మ,కొండేరు రాము, దాట్ల వాసు బాబు, పొలిశెట్టి సత్తిబాబు, బత్తుల వెంకటేశ్వర్లు,మాజీ మైనారిటీ కో ఆప్షన్ నెంబర్ ఎస్.కె జహంగీర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు సెగ్మెంట్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీటీసీ అభ్యర్థి మీనా



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని కొయ్యూరు ఎంపీటీసీ సెగ్మెంట్‌లో ఎంపీటీసీ అభ్యర్థి మీనా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఆమె స్థానిక పోలింగ్ కేంద్రానికి చేరుకుని ప్రజాస్వామ్యబద్ధంగా తన ఓటు వేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల అధికారులు ఏర్పాటు చేసిన ఏర్పాట్ల మధ్య ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని అభ్యర్థి మీనా పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేస్తున్నారు. కొయ్యూరు సెగ్మెంట్‌లో ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది.

దాంపూర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ,





భీమారం మండలంలోని దాంపూర్ గ్రామంలో గురువారం రోజున స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ సందర్భంగా దాంపూర్ సర్పంచ్ చేగొండ కుమార్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ దాంపూర్ గ్రామంలో చేపట్టినట్టు, రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు, దాంపూర్ గ్రామపంచాయతీలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి, ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక, సారధి కళాకారుల బృంద చేత వాతావరణ పరిస్థితుల రీత్య ఏర్పడిన ఎల్ నినో,(కరువు) ప్రభావం గురించి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై, ఆరోగ్యంపై, మూఢనమ్మకాలపై, గంజాయి, రోడ్డు భద్రత, నీటి పొదుపు, విద్యుత్ పొదుపు, ఆరుతడి పంటలు, ఇంకుడు గుంతలు, ఎండ తీవ్రత తగ్గాలంటే ప్రజలు చెట్లను పెంచాలని అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కళాకారులు ముల్కల మురళి, మామిళ్ల లచ్చన్న, ఎల్. రమేష్, కోదరి సోమశేఖర్, సల్లూరి సత్యం, నిరోషా, సంధ్య, తస్లీమా, గుడిసె రేలా కృష్ణ, పాల్గొన్నారు

మానవ హక్కుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోడిగే రాజేష్ ముదిరాజ్ ఎన్నిక

రాజేష్‌కు నియామక పత్రం, ఐడీ కార్డు అందజేత



మానవ హక్కులు, సామాజిక న్యాయ సంస్థ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్‌కు చెందిన బోడిగే రాజేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.సంస్థ జాతీయ చైర్మన్ వరుణ్ తేజ ముదిరాజ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా చైర్మన్ ఈటల లక్ష్మీనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజేష్‌కు నియామక పత్రంతో పాటు గుర్తింపు కార్డును అందజేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మానవ హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానని తెలిపారు.

వైభవంగా ముగిసిన శ్రీమత్ భాగవత సప్తాహం





భక్తికి ముక్తికి మార్గదర్శకమైన భాగవత సప్తాహం మానవ జీవితాన్ని తరింప చేస్తుందని ప్రవచకులు బ్రహ్మశ్రీ పారువెల్ల ఫణీశర్మ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రముఖ క్షేత్రమైన అయోధ్యలో గత నెల 28 నుండి ఈనెల మూడవ తేదీ వరకు శ్రీ భాగవత సప్తాహం కొనసాగింది. కరీంనగర్ పట్టణానికి చెందిన వొల్లాల హరిశంకర్, మంథని పట్టణానికి చెందిన గట్టు గీతా ఆధ్వర్యంలో తెలంగాణలోని హైదరాబాద్ , మంథని, కరీంనగర్, జగిత్యాల, తదితర పట్టణాల నుండి సుమారు 100 మంది భక్తులు తరలి వెళ్లారు. రాధా చైతన్య సత్సంగ ఆశ్రమం లో భాగవత సప్తాహాన్ని బ్రహ్మశ్రీ పారువెళ్ళ ఫణి శర్మ ప్రవచించారు. శ్రీమత్ భాగవతంలోని ఘట్టాలను సోదాహరణలతో భక్తిరసంగా ఆయన ప్రవచించిన తీరు భక్తులను ఆకట్టుకున్నది. పరీక్షిత్తు మహారాజుకు శుక మహర్షి భాగవత సప్తాహాన్ని బోధించడం వల్ల శాపవిమోచనము పొంది పరీక్షిత్ మహారాజు మోక్షాన్ని పొందుతారు. ఇలా ముక్తిని పొందాలంటే సప్తహాన్ని వినాల్సి ఉంటుందని ప్రవచకులు పేర్కొన్నారు. ఈ కోవలో చాలామంది భక్తులు పుణ్యక్షేత్రాలలో జరిగే సప్తాహ కార్యక్రమంలో పాల్గొని తరిస్తుంటారు. అయోధ్య పట్టణంలో జరిగిన శ్రీ భాగవత సప్తాహం లో సహితం పెద్ద సంఖ్యలో భక్తుల పాల్గొని ఆలకించారు. వీరికి అన్ని ఏర్పాట్లను గట్టు గీత సమకూర్చారు. చివరి రోజున శ్రీకృష్ణుని కళ్యాణోత్సవంతో కార్యక్రమాలు ముగిసాయి. ఇలాంటి ఆధ్యాత్మికమైన భక్తి, ముక్తి ప్రదమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న గట్టు గీతా దంపతులను పలువురు అభినందిస్తున్నారు.

మాచర్ల లో నేడు కృష్ణవేణి ఉ ఎస్వీఆర్ విద్యా సంస్థలలో జరుగనున్న..

ఉచిత కంటి పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షల శిబిరం



మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి ఉ ఎస్వీఆర్ విద్యా సంస్థలు వారి ఆధ్వర్యంలో శ్రీ ధరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్ మరియు పంచకర్మ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఉచిత కంటి మరియు ఇతర సమస్యలకు పరీక్షలు నిర్వహించబడును. ఈ పరీక్షలు నేడు అనగా 6.11.2026 శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4గం.ల వరకు జరుగును. ఈ శిబిరంలో కంటి చికిత్స లైన కంటి మచ్చల క్షీణత, ఆప్టిక్ న్యూరోపతి, కంటి నీటి కానులు, దూర దృష్టి లోపం, సమీప దృష్టి లోపం, నిరంతర పొడి కన్నుల కండ్ల కలలు మరియు సాధారణ చికిత్సలైన కీళ్ల వాతం, కీళ్లు క్షీణించడం, వెన్నెముక సంబంధిత సమస్యలు, జ్ఞాపకశక్తి సమస్యలు, వెన్ను నరాల నొప్పి, ఉబ్బిన నరాలు మొదలగు వాటికి చికిత్స చేయబడును. స్థలం.. ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, ఎమ్ జి ఎమ్ కాంప్లెక్స్, మాచర్ల. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన సెల్ ఫోన్ నెంబర్లు.. 7034020977, 7034020877 .

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 06, 2026

ప్రజా శ్రేయస్సులో భాగంగా బియ్యం ధరల నియంత్రణ,

●జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



ప్రజా శ్రేయస్సులో భాగంగా ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో సమత రైస్ డిపో వారు ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల తహసిల్దార్ వనజ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, స్టీమ్ రైస్ ను 1 వేయి 482 రూపాయలు, పాత బియ్యం 1 వేయి 638, హెచ్.ఎం.టి. పాత రకం బియ్యం బస్తా 1 వేయి 950 రూపాయలు, జై శ్రీరామ్ పాత బియ్యం 1 వేయి 976 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల వర్ధంతి సందర్భంగా నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన కలం ద్వారా నిరంతరం పోరాడిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల సేవలు చిరస్మరణీయమని కత్తి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ గర్వించే గొప్ప కవిగా దాశరథి తన రచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు.
తెలంగాణ గౌరవాన్ని ప్రజల ఆకాంక్షలను తన సాహిత్యం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన దాశరథి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఆయన వర్ధంతి సందర్భంగా మహాకవి దాశరథికృష్ణమాచార్యులకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు కత్తి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు

తబలా వాయిద్యంలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

●కంద రాఘవేందర్‌కు ఘన సన్మానం.. విద్యార్థి ప్రతిభను అభినందించిన టీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కంద పెద్ద నరసింహ





తబలా వాయిద్యంలో తన అద్భుత ప్రతిభను చాటుతూ జిల్లా స్థాయి సంగీత పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయిరెడ్డిగూడ గ్రామానికి చెందిన విద్యార్థి కంద రాఘవేందర్‌కు కర్తాల్‌లో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ నెల 2వ తేదీన రాగన్నగూడలోని వశిష్ఠ హైస్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సంగీత పోటీల్లో కర్తాల్ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న కంద రాఘవేందర్ తబలా వాయిద్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నాడు. ఈ ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా కర్తాల్ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి రాఘవేందర్‌ను టీ ఏమర్పీఎస్ జిల్లా నాయకులు కంద పెద్ద నరసింహ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. చిన్న వయసులోనే సంగీత రంగంపై ఆసక్తి పెంచుకుని, తబలా వాయిద్యంలో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు.చదువుతో పాటు క్రీడలు, కళలు, సంగీత రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను వెలికితీసుకోవాలని, వారిలోని నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాఘవేందర్ విజయం సాధించి తన గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెవిటి జంగయ్య, ఉపాధ్యాయులు, టీ ఏమార్పీఎస్ జిల్లా నాయకులు కంద పెద్ద నరసింహ, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు కంబాలపల్లి అంజి, సిద్ధిగారి మణికంఠ తదితర నాయకులు పాల్గొన్నారు.

శ్రీ కోట హర్షిత్ సాయి 17వ వర్ధంతి సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనంలో అన్న వితరణ చేసిన దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ, మాజీ సర్పంచ్ విజయశాంతి దంపతులు.

●కన్నకొడుకు జ్ఞాపకార్థం.. దివ్యాంగ పిల్లల ఆకలి తీర్చిన కోట దంపతుల ఉదారత



దెందుకూరు వాస్తవ్యులు, దెందుకూరు సొసైటీ చైర్మన్ శ్రీ కోట వెంకట కృష్ణ మరియు దెందుకూరు మాజీ సర్పంచ్ శ్రీమతి విజయశాంతి దంపతుల కుమారుడు కోట హర్షిత్ సాయి 17వ వర్ధంతి వేడుకలను అత్యంత మానవత్వంతో నిర్వహించారు. తమ కుమారుడి జ్ఞాపకార్థం మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు ఆశ్రమ పిల్లలకు అన్న వితరణ (అన్నదానం) చేశారు.
ఈ సందర్భంగా కోట హర్షిత్ సాయి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ఆ దేవుడు ఎల్లప్పుడూ కొండంత ఆదరణ, ఓదార్పునివ్వాలని ఆశ్రమంలోని మానసిక దివ్యాంగ పిల్లల తరఫున భగవంతుడిని ప్రార్థించారు.
కన్నప్రేమను సమాజ సేవలో చూపిస్తూ, వర్ధంతి వేళ దివ్యాంగ పిల్లలను ఆదరించి అన్నదానం చేసిన కోట వెంకటకృష్ణ, విజయశాంతి దంపతులకు మదర్ థెరిస్సా సేవా సదనము నిర్వాహకులు మరియు పిల్లల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

చంద్రపురి డివిజన్ అభివృద్ధికి పెద్దపీట

●రూ.14 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



చంద్రపురి కాలనీ డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. చంద్రపురి కాలనీ పరిధిలోని మోహన్ రావు నగర్‌లో రూ.14 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్‌తో కలిసి మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ శంకుస్థాపన చేశారు.



ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ చంద్రపురి కాలనీ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారింగుల రాజు గౌడ్, పసుపులేటి భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు గోనె చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, అధికార ప్రతినిధి మొగిలిపాక పరశు రామ్, కోశాధికారి అశోక్ గుప్తా, సాయి కృష్ణ (మిట్టు), కాలనీ అధ్యక్షులు సార్ల రమేష్, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, నాయకులు సత్యనారాయణ చారి, సత్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హైదర్ నగర్‌లో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

●ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చొరవతో పనులు పూర్తి



మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ కాలనీలో రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ పనులను మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పర్యవేక్షించారు.గత నెలలో కాలనీలో పర్యటించిన సమయంలో దర్గా సమీపంలోని వీధిలో సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు జగదీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో రూ.5 లక్షల నిధులు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.కాలనీ సమస్యపై స్పందించి రోడ్డు నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అలందర్, మౌళి సాబ్, సాజిద్, చైతన్య, గఫూర్, మహమూద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నీలం సతీష్, శ్రీనివాస్ గౌడ్, ఇస్మాయిల్, కొప్పెర శ్రీకాంత్, సల్ల శ్రీకాంత్, శశి తదితరులు పాల్గొన్నారు.

ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి,

●జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు



ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్, డిజిటల్ గవర్నెన్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో హెచ్ ఓ ఓ లు, డి డి ఓ లు, మండల స్థాయి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్‌పాండే తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యతనిస్తూ ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్. పోర్టల్ ద్వారా అన్ని బిల్లుల సమర్పణ డిజిటల్ విధానంలో కొనసాగుతుందని, 2027 జనవరి 1వ తేదీ నుంచి మాన్యువల్ విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ప్రభుత్వ కార్యకలాపాలను డిజిటల్ విధానంలోనే నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 31వ తేదీలోగా ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్లలో చేయవలసిన అన్ని వివరాల నమోదు, అప్‌డేషన్లను పూర్తి చేయాలని సూచించారు. జనవరి 1వ తేదీ నుంచి ఎంప్లాయీ సర్వీస్ రిజిస్టర్ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని తెలిపారు. నూతన డిజిటల్ విధానాలపై ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. శిక్షణలో భాగంగా ఈ.ఎస్.ఆర్. లో ఉద్యోగుల వివరాల నమోదు, నియామకాలు, పోస్టింగులు, సెలవుల దరఖాస్తు, సెలవుల రద్దు తదితర అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ ఆర్ ఎస్ లో ఒకసారి నమోదు చేసిన వివరాలను తిరిగి ఎడిట్ / డిలీట్ చేసే అవకాశం లేనందున, వివరాల నమోదు, ఆమోదం సమయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సందేహాలను శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భూముల రీ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలి,

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి సర్వేయర్లకు జి.ఎన్.ఎస్.ఎస్. రోవర్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత రైతులకు ముందుగా సమాచారం అందించి, ప్రతి రైతు రీ సర్వేలో హాజరయ్యే విధంగా టామ్ టామ్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. రీ సర్వే ద్వారా భవిష్యత్తులో భూ సమస్యలు ఉండవని తెలిపారు. ప్రక్రియ నిర్వహణ కొరకు సర్వేలో వినియోగించే 12 రోవర్లను అందించడం జరిగిందని, వీటి ద్వారా ఖచ్చితమైన సర్వేను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ సర్వే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి,

●జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



పెండింగ్ సర్వే దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే, సబ్ కలెక్టర్ కార్యాలయం ఎ.ఓ., అన్ని మండలాల తహసిల్దార్లు, అధికారులు, సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సర్వే దరఖాస్తులు, సర్వే పనుల పురోగతి, జి.ఓ. నం. 76, 59 అమలు తీరు, ఎస్ఐఆర్ ప్రక్రియ, భూ భారతి, భూదాన్ భూములకు సంబంధించిన ఫైళ్లు, కోర్టు కేసులపై సమీక్షించారు. ఆయా అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రతి పనిని పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన సమయంలోగా అన్ని పనులు పూర్తి చేయాలని తెలిపారు.
ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి,



భీమారం గ్రామానికి చెందిన మంచాల మల్లేష్, వయస్సు (45) సంవత్సరాలు అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్టు భీమారం ఎస్సై ఏ. రాజేందర్ తెలిపారు. భీమారం ఎస్సై ఏ. రాజేందర్, మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన మంచాల మల్లేష్ అనే వ్యక్తి తాను పనిచేస్తున్న పత్తి చేనుకు రాత్రి సమయంలో కాపలాగా వెళ్ళగా అక్కడ ఉన్న విద్యుత్ తీగ ప్రమాదవశాత్తు తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్ కు గురై నవంబర్ 5వ తేదీన అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మృతి చెందినట్లు, జరిగిన సంఘటనపై మృతుని భార్య మంచాల భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 06, 2026

రామాయణ.. ప్రతి సీనూ

ఆస్వాదించా: రాజమౌళి ప్రశంసలు





అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిన 'రామాయణ: పార్ట్ 1' (భారీ అంచనాల మధ్య నేడు (నవంబరు 5) విడుదలైంది. రణ్‌బీర్ కపూర్ , యశ్ సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంపై ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ సినిమాను ఆవిష్కరించిన తీరును కొనియాడుతూ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టారు.

"రామాయణ' చిత్రంలోని అత్యున్నత హంగులు, వెండితెరపై ఆవిష్కరించిన అద్భుతమైన విజువల్స్ కనువిందు చేస్తున్నాయి. రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటన ఆకట్టుకుంది. ముఖ్యంగా వనవాస ఘట్టం నుంచి అతడి అభినయం ఎంతో ప్రశాంతంగా కనిపిస్తూనే, ప్రతి ఒక్కరినీ కట్టిపడేసింది. రావణుడిగా యశ్ ఆద్యంతం భయపెట్టారు. సీతగా సాయిపల్లవి హుందాగా కనిపించారు. పతాక సన్నివేశాలతో పాటు అంతకు ముందు వచ్చే ఘట్టాలైతే అత్యద్భుతం. ప్రతి సన్నివేశాన్ని ఎంతో ఆస్వాదించాను. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన, భారీ విజన్‌ను తెరపై ఇంత అందంగా ఆవిష్కరించినందుకు నిర్మాత నమిత్ మల్హోత్ర, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు చిత్రబృందం మొత్తానికి హృదయపూర్వక అభినందనలు" అని రాజమౌళి ప్రశంసించారు.

మాటలు రావుగానీ.... చెప్పలేనంత ప్రేమ



"ఒక్క మాట కూడా మాట్లాడకుండా తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించనున్న అనీష్‌కి.. అద్భుతమైన ఆరంభం లభించాలని కోరుకుంటున్నాన"ని అన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. తాజాగా ఆయన అనీష్, అనస్వర రాజన్ నాయకానాయికలుగా తెరకెక్కిన 'ఇట్లు అర్జున' సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. "మొదటి చిత్రానికే ఇలాంటి పాత్రను ఎంచుకోవడం అనీష్ ధైర్యానికి నిదర్శనం. దీంతో కథపై తనకి ఎంత నమ్మకం ఉందో అర్థమవుతోంద"ని అంటూ ఎక్స్ వేదికగా చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు ఎన్టీఆర్.

అక్కినేని నాగార్జున సమర్పణలో మహేశ్ ఉప్పల తెరకెక్కించిన ఈ చిత్రాన్ని వెంకీ కుడుముల నిర్మించారు. ఓ దొంగని పట్టుకునేందుకు రంగంలోకి దిగిన పోలీసులు.. మాటలురాని అసాధారణమైన వ్యక్తి అర్జున్ వెంట పడతారు. ఒక మిస్టీరియస్ పెన్‌డ్రైవ్, రూ.వెయ్యికోట్ల డీల్ గురించి గాలిస్తున్న రౌడీలు, పోలీసుల వేటలో అతడు ఎలా చిక్కుకున్నాడు? అర్జున్ దొంగా లేకా అమాయకుడా? ఆ పెన్‌డ్రైవ్‌లో ఉన్న రహస్యాలేంటి అనే ప్రశ్నలు రేకెత్తించేలా ఉత్కంఠగా సాగిందీ ట్రైలర్. చివరిగా 'వీడికి మాటలు రావుగానీ.. మాటల్లో చెప్పలేనంత ప్రేమా.. లవ్వూ' అనే డైలాగు ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఈ నెల 13న థియేటర్లలోకి రానుంది.

అప్పుడు పండు... ఇకపై మహంతి ఝాన్సీరాణి!



నాగార్జున - టబు కలయిక అనగానే 'నిన్నే పెళ్లాడతా' సినిమానే గుర్తొస్తుంది. అందులో పండు పాత్రలో టబు... ఆ పేరుతో పిలుస్తూ ఆట పట్టించే నాగార్జున... ఆ ఇద్దరి మధ్య కెమిస్ట్రీని ప్రేక్షకులు ఎప్పటికీ మరిచిపోలేరు. ఆ తర్వాత ఈ ఇద్దరూ 'ఆవిడా మా ఆవిడే' సినిమాలో కలిసి నటించారు. 28 ఏళ్ల తర్వాత మళ్లీ ఆ జంట కలిసి నటిస్తున్న సినిమా... 'కింగ్ 100'. ఇది నాగార్జునకు వందో చిత్రం కావడం విశేషం. రా.కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తోంది. టబు పుట్టినరోజుని పురస్కరించుకుని బుధవారం ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది చిత్రబృందం.

'ఈ ప్రపంచంలో రెండు రకాల మనుషులు ఉంటారు. లక్‌ని నమ్మేవాళ్లు ఒకరు, హార్డ్‌వర్క్‌ని నమ్మేవాళ్లు మరొకరు. ఐ హేట్ లక్' అంటూ మహంతి ఝాన్సీరాణి అనే పాత్రలో సందడి చేశారు టబు. "ప్రపంచం 'నిన్నే పెళ్లాడతా' సినిమాలోని పండుని ఎప్పటికీ మరిచిపోదు. ఇక నుంచి మా జ్ఞాపకాల్లో మహంతి ఝాన్సీరాణి పాత్రలో నిలిచిపోతావు" అంటూ ప్రచార చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు నాగార్జున. ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

హై వోల్టేజ్ యాక్షన్‌తో 'ఓం'



దర్శకుడిగా, హీరోగా వైవిధ్యమైన కథలతో అలరిస్తోన్న ధనుష్ ప్రధాన పాత్రలో నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'ఓం'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకుడు. ఈ చిత్రంలో మలయాళ అగ్ర కథానాయకుడు మమ్ముట్టి, సాయిపల్లవి, శ్రీలీల కీలక పాత్రల్లో నటించారు. నవంబరు 20న రానున్న ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ విడుదల చేస్తోంది. ఆసక్తికరమైన కథ, కథనాలు, హైవోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలతో సాగే ఈ చిత్రం అందర్నీ అలరిస్తుందని చిత్రబృందం తెలిపింది. ఈ సినిమాకి సాయి అభ్యంకర్ సంగీతమందించారు.

జోడీ కుదిరిందా?

ఈ సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు'తో విజయాన్ని అందుకున్నారు నటి మీనాక్షి చౌదరి. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలున్నాయి. అందులో నాగచైతన్యతో కలిసి చేసిన 'వృషకర్మ' ఇప్పటికే పూర్తయింది. ఇది ఈ డిసెంబరు 4న తెరపైకి రానుంది. ఇక మరోవైపు కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో కార్తితో కలిసి చేస్తున్న చిత్రం చిత్రీకరణ దశలో ఉంది. అయితే ఇప్పుడు మీనాక్షి తదుపరి చిత్ర విషయమై ఓ ఆసక్తికర చర్చ మొదలైంది. ప్రస్తుతం నితిన్ హీరోగా 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఓ సినిమా పట్టాలెక్కనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడీ ప్రాజెక్ట్ కోసం నాయికగా మీనాక్షి పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.



ఎమోషన్ తో "సమ్మర్ హాలిడేస్" సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది - యాక్టర్స్ రోహన్ రాయ్, అరుణ్



ఫన్,
జన తెలంగాణ సినిమా

కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై "సమ్మర్ హాలిడేస్" అనే చిల్డ్రన్ మూవీని నిర్మిస్తున్నారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 6న "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు రోహన్, అరుణ్.

అరుణ్ మాట్లాడుతూ

– నేను 8 క్లాస్ చదువుతున్నా. నేను నటించే మూవీస్ స్క్రిప్ట్స్ అమ్మ వింటుంది. ఈ సినిమాలో ఆర్.వి. అనే రోల్ చేశాను. ఈ పాత్ర చాలా కామ్ గా ఉంటుంది. తనకు లైఫ్ లో ఏ ప్రాబ్లమ్స్ ఉండవు కానీ అతని లైఫ్ లో సంతోషం ఉండదు. అలా కామ్ గా ఉండే అబ్బాయిలో కె.వి.తో పరిచయం అయ్యాక ఎలాంటి మార్పులు వచ్చాయి అనేది సినిమాలో చూస్తారు. మాది వైజాగ్. ప్రతి సమ్మర్ కు అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్తుండేవాడిని.

– జయసుధ గారి లాంటి పెద్ద నటితో నటించడం గౌరవంగా భావిస్తున్నా. ఆమె నాకు ఎన్నో సజెషన్స్ ఇచ్చేవారు. ఆమెతో కలిసి నటిస్తున్నప్పుడు నిజంగా మా అమ్మమ్మతో ఉన్నట్లే అనిపించేది. ఫ్యూచర్ లో మంచి జాబ్ వస్తే చేస్తా. సినిమాల్లో అవకాశాలు ఉంటే ఇదే కెరీర్ కొనసాగించాలని అనుకుంటున్నా.

– నేను నటుడిగా స్టేట్, నేషనల్ అవార్డ్స్ పొందానంటే కారణం మా అమ్మ. నేను సినిమాలు చేసే క్రమంలో ఎక్కడైనా నిరాశపడితే అమ్మే ఎంతో ధైర్యం నింపేది. ఆమె మాటలు నాకు ఎంతో స్ఫూర్తినిస్తాయి. ఒక్కోసారి అమ్మకు ఆరోగ్యం బాగా లేకున్నా నాకు తోడుగా ఉండేది. అనారోగ్యంతో ఉన్నా షూటింగ్స్ కోసం హైదరాబాద్ వచ్చేవారు. తనకు బాగా లేదనే విషయం నాకు తెలియకుండా దాచేది. అమ్మ నాకోసం పడిన కష్టం వల్లే ఈ రోజు నేషనల్ అవార్డ్ పొందగలిగాను. నేను షూటింగ్స్ వల్ల 8వ తరగతిలో ఎక్కువగా స్కూల్ కు వెళ్లలేకపోయాను. స్కూల్ సాంగ్ చేసేప్పుడు చాలా ఎంజాయ్ చేశాం. సింజిత్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. క్రిష్ సాంగ్ రోహన్ కు ఉంటుంది.

రోహన్ మాట్లాడుతూ

– నేను ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నా. నా దగ్గరకు వచ్చే స్క్రిప్ట్స్ నేను, అమ్మ వింటాం. అమ్మ డెసిషన్ తీసుకుంటుంది. నాకు ఏదైనా స్క్రిప్ట్ బాగా నచ్చితే తప్పకుండా ఆ మూవీ చేస్తానని అమ్మకు చెబుతాను.

సమ్మర్ హాలిడేస్ సినిమాలో నా క్యారెక్టర్ పేరు కె. వి. అతనికి లైఫ్ లో ఎన్నో అవమానాలు ఎదురైనా అందరితో నవ్వుతూ మాట్లాడుతుంటాడు. తన కుటుంబం కోసం, అమ్మ కోసం కష్టపడుతుంటాడు. నా క్యారెక్టర్ ఎనర్జిటిక్ గా ఉంటుంది. మాది చీరాల. మేము ఉండేది హైదరాబాద్ లోనే. పండుగల టైమ్ లో సొంతూరుకు వెళ్తుంటా. నా ఫస్ట్ ప్రయారిటీ చదువు. మా ఇంట్లో వాళ్లు కూడా బాగా చదువుకోమని ఎంకరేజ్ చేస్తుంటారు. చదువుకు ప్రాధాన్యత ఇస్తూనే, క్లాస్ లు మిస్ కాకుండా చూసుకుంటా షూటింగ్స్ ప్లాన్ చేసుకుంటా. పరీక్షల్లో నాకు 80 నుంచి 90 శాతం మార్కులు వస్తుంటాయి.

– నేను చేసిన చిత్రాల్లో చదువు అబ్బని పాత్రలే ఎక్కువ ఉన్నాయి. 90'ం లో నా క్యారెక్టర్ కు చదువు రాదు. ఈ సినిమాలో స్కూల్ కు వెళ్తాడు కానీ చదువుల మీద శ్రద్ధ ఉండదు. నటుడిగా కెరీర్ చూస్తే వైవిధ్యమైన స్లాంగ్స్ లో నటించే అవకాశాలు వస్తున్నాయి. 90'ం తెలంగాణ యాస అయితే ఈ సినిమాలో గోదావరి స్లాంగ్ లో మాట్లాడుతాను. 90'ం, ప్రీ వెడ్డింగ్ షో, సమ్మర్ హాలిడేస్ ఈ మూడు సినిమాల్లో మంచి ఫన్ అందించే రోల్స్ నాకు దక్కడం సంతోషంగా ఉంది.

– నాకు కామెడీ కంటే ఎమోషన్ పండించడం ఇష్టం. 90'ంలో నేను ఎమోషనల్ సీన్స్ చేసినా వాటిని నా కామెడీ సీన్స్ డామినేట్ చేశాయి. సమ్మర్ హాలిడేస్ లో మాత్రం కామెడీతో పాటు సమానంగా ఎమోషన్ సీన్స్ చేసే అవకాశం దక్కింది. ఇంటర్వెల్, సెకండాఫ్ లో నా క్యారెక్టర్ కు మంచి ఎమోషనల్ సీన్స్ ఉంటాయి. ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుంటారు. నాకు పెద్ద సపోర్ట్ అంటే మా అమ్మ. షూటింగ్ టైమ్ లో నాతోనే ఉండి చూసుకునేది. మా డైరెక్టర్ శ్రీకర్ కన్విక్షన్ తో సినిమా చేశారు. ధీరజ్ చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775